File Copy
Dept. of Information and Public Relations, A.P.

302912

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 150

విజయవాడ, శనివారం 31—8—1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

యూనీకెమ్
మందులలో నమ్మదగిన పేరు
యూనీకెమ్
లేబొరటరీస్ లిమిటెడ్

ఆంధ్రలో దుర్భిక్ష నివారణకు కేంద్రం, రాష్ట్రప్రభుత్వాల సంఘటిత చర్య

ప్రధానమంత్రికి 40 మంది ఆంధ్ర ఎం. పి. ల విజ్ఞప్తి

వీలయినంత త్వరలో రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాల సందర్శనకు శ్రీమతి గాంధీ హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, ఆగస్టు 30:

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 40 మందికి పైగా పార్లమెంటు సభ్యులు (అన్ని పార్టీలవారు) నేడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీతో సమావేశమై రాష్ట్రంలో ఏర్పడిన కనీ వినీ ఎరుగనటువంటి తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులను గురించి ఆమెకు తెలియ జేశారు.

ఈ విషమ పరిస్థితిని ఎదుర్కొనడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూడా సత్వరమే సంఘటిత చర్యను తీసుకోవాలని వారు ప్రధానికి అందజేసిన వినతిపత్రంలో కోరారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్య, ఆంధ్ర రాష్ట్ర సంఘం కన్వీనర్ శ్రీ ఎన్. పి. చెంగల్రాయనాయుడు ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటించవలసిందిగా ప్రతినిధి వర్గం ప్రధానమంత్రిని కోరిందని చెప్పారు.

తాము సాధ్యమైనంత త్వరలో రాష్ట్రంలో పర్యటించగలమని ప్రధాని వాగ్దానం చేశారని వారు తెలిపారు.

వెంటనే రిగ్‌లు సప్లయి చేయాలని, జొన్నలు, మైలో రాష్ట్రానికి అందచేయాలని, ప్రతినిధి వర్గం నాయకులు ప్రధాన మంత్రిని కోరారు. ఈ కష్ట సమయంలో ఉదారంగా ఆర్థిక సహాయం చేయాలని కూడా ఆయన తర్కించారు

ప్రధానితో ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి చర్చలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని ఈ మధ్యాహ్నం కలుసుకుని, రాష్ట్రంలో నెలకొన్నతీవ్ర దుర్భిక్ష పరిస్థితులను వివరించారు.

ప్రధాన మంత్రి తమ సానుభూతి వ్యక్తం చేసి, ప్రస్తుత విషమ్కర పరిస్థితి పట్ల ఆందోళన వెల్లడించారనీ, ఈ విషమ పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్రానికి శాయశక్తులా తోడ్పడ గలమని హామీ ఇచ్చారనీ ముఖ్యమంత్రి "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి తెలియ జేశారు.

వివిధ చోట్ల నుంచి రిగ్గులు తెప్పించి ఆంధ్రకు లభింప చేసేందుకు కేంద్రంశాయశక్తులా ప్రయత్నించ గందని తెలియ వచ్చింది.

మైదా, జొన్న సరఫరాలకు సంబంధించి సంత వరకు ఆంధ్రప్రదేశ్‌కు ఏ ఇబ్బంది ఉండదు. ఈ సరుకులను అవసరమైన ప్రమాణంలో తరలించేందుకు కేంద్రం సుముఖంగా ఉన్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటించవలసిందని ముఖ్యమంత్రి ప్రధాన మంత్రిని అహ్వానించారనీ, ఆయన అభ్యర్థనను మన్నించేందుకు ప్రయత్నించ గలమని ప్రధానమంత్రి హామీ ఇచ్చారని తెలిసింది.

విద్యుత్ చోరిని కనిపెట్టే యంత్రం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 30: విద్యుచ్ఛక్తిని దొంగిలిస్తే కనిపెట్టే యంత్రాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ రూపొందించింది.

సంస్థ అధ్యక్షుడు శ్రీ పి. నరసింహం నేడు ఈ విషయాన్ని విలేకరులకు తెలియజేస్తూ, యీ యంత్రాన్ని దక్షిణాది విద్యుత్ సంస్థల సమావేశంలో ప్రదర్శించినట్లు పేర్కొన్నారు.

ఆయా సంస్థల ప్రతినిధులు యీ యంత్రాన్ని మెచ్చుకొంటూ, దానిని ప్రయోగాత్మకంగా ఉపయోగించాలని భావించారు. ఈ యంత్రానికి హక్కులను పొందాలని రాష్ట్ర విద్యుత్ సంస్థ భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

అధ్యక్షుడుగా ఎన్నికైతే వియత్నాంలో శాంతికై కృషి

హంఫ్రీ హామీ: డెమోక్రాటిక్ పార్టీలో విభేదాలకు స్వస్తి చెప్పాలని విజ్ఞప్తి

చికాగో, ఆగస్టు 30:

ప్రస్తుతం పారిస్‌లో జరుగుతున్న వియత్నాం శాంతి సంప్రదింపులకు తాము పూర్తి తోడ్పాటు ఇవ్వగలమని డెమొక్రాటిక్ పార్టీ మహాసభలో ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ ప్రకటించారు.

అధ్యక్ష పదవికి పార్టీ అభ్యర్థిత్వాన్ని హంఫ్రీ ఆమోదిస్తూ, నిన్న రాత్రి ఈ మహాసభలో ప్రసంగించారు. మనం నేర్చుకోవలసిన పాఠం ఏదయినా ఉన్నదీ అంటే, ఆది నేటి విధానాలవల్ల భావి విధానాలు పరిమితం కావడ సరం లేదని అన్నారు.

తాము అధ్యక్షులనైనా ఎన్నికైతే, యీ సూత్రాన్ని వియత్నాంలో శాంతిసాధన కృషికే గాక, జాతీయ విధానానికి సంబంధించిన అన్ని ఇతర రంగాలకుకూడా వర్తింపజేయ గలమని ఆయన చెప్పారు.

వియత్నాం సమస్యపై పార్టీలోగల తీవ్ర విభేదాలకు స్వస్తి చెప్పాలని హంఫ్రీ విజ్ఞప్తి చేశారు. మన వియత్నాం విధానాన్ని ఆమోదించేవారు, నిరాకరించేవారు ఇప్పుడే ఒక అంగీకారానికి రావాలనీ, ఖండనలవల్ల శాంతిని సాధించలేమనీ, పైగా అది మన దేశానికి అప్రతిష్ట అనీ అన్నారు.

కొత్త అధ్యక్షుడు పదవీస్వీకారం చేసే 1969 జనవరి 20వ తేదీ నాటికి వియత్నాంలో యుద్ధ విరమణకు, శాంతి సాధనకై తీవ్ర సంప్రదింపులు జరపాలని అమెరికా పౌరులంతా ప్రార్థించాలని కోరారు.

చికాగో వీధులలో యుద్ధ వ్యతిరేక యువ ప్రదర్శకులకు, పోలీసులకు మధ్య జరుగుతున్న కొట్లాటలను ప్రస్తావిస్తూ, ఇలాంటి సంఘటనలను ఇకముందు ఎప్పుడూ చూడరాదని అమెరికా తీర్మానించుకోవాలన్నారు.

అమెరికా నేడు మూడు సమస్యలను ఎదుర్కొంటున్నదంటూ ఇలా అన్నారు: 1. వియత్నాంలోను, ప్రపంచంలోను శాంతి ఆవశ్యకత, 2. అమెరికాలోని పట్టణాలలో శాంతి ఆవశ్యకత, 3. పార్టీలోను, దేశ ప్రజలలోను ఐకమత్య ఆవశ్యకత.

వియత్నాంపై విభేదాలన్నా, అంగీకారానికే ఎక్కువ అవకాశాలున్నాయనీ, ఈ సమస్యవల్ల మనం విడిపోనవసరం లేదనీ అన్నారు.

తాము ఎన్నికైతే, ఒక్క వియత్నాంలోనే గాక, జాతీయ విధానపు ఇతర రంగాలన్నిటి లోనుకూడా శాంతిసాధనకు కృషి చేయగల మన్నారు.

ఉపాధ్యక్ష పదవికి ముస్కీ పోటీ

డెమొక్రాటిక్ అభ్యర్థిగా హ్యూబర్ట్ హంఫ్రీ నిర్ణయం

చికాగో, ఆగస్టు 30: అమెరికా ఉపాధ్యక్ష పదవికి డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా సెనేటర్ ఎడ్మాండ్ ఎస్. ముస్కీని యీ పార్టీ టిక్కెట్‌పై అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న హ్యూబర్ట్ హంఫ్రీ ప్రకటించారు.

సెనేటర్ ముస్కీ ఇదివరలో మైనే రాష్ట్ర గవర్నర్‌గా పనిచేశారు.

శ్రీ ముస్కీని అమెరికాలో అత్యంత సమర్థులైన రాజకీయవేత్తలలో ఒకరని హంఫ్రీ అభివర్ణించారు.

గత బుధవారంనాడు డెమొక్రాటిక్ పార్టీ మహాసభలో వియత్నాంపై ఉపాధ్యక్షుడు హంఫ్రీకి ప్రతినిధిగా ముస్కీ వ్యవహరించారు.

తాము అధ్యక్షులనైనా ఎన్నికైతే, ముస్కీకి అమెరికా పట్టణాల సమస్యలు సహా ప్రధాన అంతరంగిక బాధ్యతలను అప్పగించగలమని హంఫ్రీ చెప్పారు.

అధ్యక్ష పదవికి తాము ఎన్నికైతే తమ ఉపాధ్యక్ష అభ్యర్థి గవర్నర్ స్పిరో అగ్‌నూకు కూడా అలాంటిబాధ్యతలనే ఇవ్వగలనని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి రిచర్డ్ నిక్సన్ ఇదివరలోనే ప్రకటించారు.

వియత్నాం యుద్ధాన్ని శీఘ్రంగా నిలిపివేయడానికి తాము అత్యధిక ప్రాధాన్యత ఇవ్వగలమని, ఇది మన జాతీయ శ్రేయస్సుకు దోహదం చేసి, వియత్నాం ప్రజల హక్కులను రక్షించగలదనీ శ్రీ హంఫ్రీ అన్నారు.

హంఫ్రీ, ముస్కీలు ఉభయులూ వియత్నాంపై జాన్సన్‌ను సమర్థిస్తున్నవారే. అంత రంగికంగా వీరు అపదార్థ వైఖరిని అవలంబిస్తారు.

అధ్యక్ష పదవి అభ్యర్థిగా నెగ్గినందుకు హంఫ్రీకి అతనితో పోటీ చేసిన సెనేటర్ మెకార్థీ అభినందనలు తెలియజేశారు కాని ఆయనకు ప్రచారం చేయడానికి సంబంధించి ఏమీ చెప్పలేదు.

నిన్న ఇక్కడి డెమొక్రాటిక్ పార్టీ మహాసభ హాలులోనికి ప్రవేశించడానికి ప్రయత్నించి, రాళ్ళు విసిరిన అయిదువేలమంది ప్రదర్శకులపై జాతీయ రక్షకదళంవారు బాష్పవాయువును ప్రయోగించారు.

ఈ సంఘటనలో సుమారు 300 మంది గాయపడ్డారు. 267 మంది యువకులను అరెస్టుచేశారు.

అవసరమైతే పశుబలంతో దేశం మొత్తం స్వాధీనం

చెకోస్లావాకియాకు సోవియెట్ హెచ్చరిక

ప్రాగ్, ఆగస్టు 30:

అవసరమైతే పశుబలంతో దేశాన్ని స్వాధీనం చేసుకోవాలని సప్యా కమాండర్లు బెదరించారని ప్రభుత్వాధికారులతో వియనేటు గోష్ఠిలో చెకోస్లావాకియా ప్రధాని శ్రీ ఓల్డ్రిచ్ సెర్నిక్ తెలియ జేశారు.

వీలున్నప్పుడే వెళ్ళిపోవలసిందిగా మేధావులను కోరవలసిందిగా ఆయన చెప్పారు.

దేశంనుంచి పంపివేయవలసినవారి జాబితాను రష్యావారు తయారుచేశారన్నారు.

ప్రభుత్వసభ్యులు, పార్టీ సభ్యుల వ్యక్తిగత రక్షణ విషయమై ప్రధానిని ప్రశ్నించగా ఎవరూ హామీ యివ్వలేదన్నారు.

నా విషయమే నాకు నమ్మకంలేదు అని ఆయన అన్నారు.

నాయకత్వ వైఫల్యం

ప్రాగ్, ఆగస్టు 30 : గత జనవరినుంచి దేశం అభివృద్ధికి సంబంధించిన కొన్ని అంశాలను, ముఖ్యంగా విదేశాంగ విధానం విషయంలో పరిస్థితి అదుపు తప్పడంలో దేశ నాయకత్వం విఫలమైనదని చెకోస్లోవాకియా జాతీయ శాసనసభ అధ్యక్షుడు శ్రీ జోసెఫ్ స్మర్కోవస్కీ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ స్మర్కోవస్కీ ప్రాగ్‌రేడియోలో ప్రసంగిస్తూ యిలా అన్నారు : కొన్ని విదేశీ, అంతర్జాతీయ విషయాలపై మేము తక్కువగా అంచనా వేశాము. ఆ అంశాలు ఆగస్టు 21 వ తేదీన దారుణమైన చర్యలకు దారితీశాయి. (ఆగస్టు 21వ తేదీన వార్సా సంధి రాజ్యాల సేనలు చెకోస్లావాకియాపై దండయాత్ర జరిపాయి.)

"మేమందరం కలసికట్టుగా మాస్కో వెళ్ళలేదు. మేము అక్కడకు ఎలా చేరామో మీకు తెలుసు.

"వార్సాసంధిరాజ్యాల దారుణకృత్యం గురించి మాకు తెలిసినప్పుడు మేము మాస్కో వెళ్ళాము

"జరిగినదాన్ని గురించి మాకు తెలిసింది తక్కువ. పరిస్థితి మాకు అగమ్యగోచరమైనది అయితే యావత్ప్రపంచం సానుభూతి మా పట్ల వున్నదని మాకు తెలుసు.

ఆమోదయోగ్యం కాదని, అది ద్రోహంతో కూడినచర్య అని అంటారని మాకు తెలుసు

"మేము ప్రత్యర్థివర్గంతోనే కాకుండా మాలో మేమే పోరాడుకొన్నాము.

"ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితిలో ప్రజలకు మార్గదర్శకత్వం వహించడంలో కమ్యూనిస్టుపార్టీ తన బలాన్ని, తన స్థైర్యతను బుజువుపరచుకొన్నది.

"పార్టీ ఆ పంథాలోనే పురోగమించగలదని మేము సంతృప్తి చెందాము. మా సొంత రాజకీయ వ్యవస్థ, మా సొంత కార్యాచరణ కార్యక్రమం అదేది మాత్రమే మా పంథా.

"యిప్పుడు మేము చరిత్ర సంగమస్థితిలో వున్నాము. పరిస్థితికి అనుగుణమైన మార్గాన్ని, ప్రజలు తిరిగి పూర్వపు పీఠంపైకోడానికి వీలయిన మార్గాన్ని మేము ఎన్నుకోవలసి వున్నది.

"కొత్త పరిస్థితుల గురించి జాతీయ శాసనసభ పరిశీలించవలసి వున్నది.

"మమ్ములను అర్థం చేసుకోవలసిందిగా మిమ్మల్ని నేను ప్రార్థిస్తున్నాను. దేశభక్తులుగా మేము (మాస్కోలో) వ్యవహరించాము, నిర్ణయాలు తీసుకొన్నాము. ప్రజల భవిష్యత్తును గురించే మేము ఆలోచిస్తున్నాము.

"పార్టీలో వీలికలను ఎన్ని వ్యయప్రయాసలకోర్చి అయినా నిరోధించాలి. వీలికలు ఏర్పడితే సోషలిస్టు రిపబ్లిక్ భావి పరిణామంపై చాలా తీవ్రమైన ఫలితాలు వుంటాయి.

కొత్త రాజకీయ పక్షాల నిషేధం

చెకోస్లావాకియాలో యిప్పుడున్న ఐదు రాజకీయపక్షాలుకాక కొత్త రాజకీయపక్షాలు ఏర్పాటును నిరోధించడానికి జాతీయ శాసనసభనిర్ణయించినదని శ్రీ స్మర్కోవస్కీ చెప్పారు.

యిప్పుడున్న అయిదు పార్టీలు యివి: కమ్యూనిస్టు, సోషలిస్టు, పీపుల్స్‌పార్టీ (ప్రో కాథలిక్), స్లొవాకియన్ రిపైనస్‌పార్టీ, స్లొవాకియన్ ఫ్రీడమ్‌పార్టీ.

రేడియో సలహా సంఘాలు

రాష్ట్ర సమాచార మంత్రుల అధ్యక్షతన పునర్నిర్మాణం

హైదరాబాద్, ఆగస్టు 30: రాష్ట్ర సమాచార మంత్రులు అధ్యక్షులుగా ఆయా రాష్ట్రాలలో రేడియో సలహా సంఘాలను పునర్వ్యవస్థీకరించటం జరుగుతుందని రేడియో సమాచారశాఖా మంత్రి శ్రీ కె.కె.షా నేడిచ్చట ప్రకటించారు.

నేటి సాయంత్రం శ్రీ షా యిచ్చటకు వచ్చారు. విలేకరులతో ఆయన ప్రసంగిస్తూ సలహాసంఘాలలో ప్రతిపక్షనాయకులు, సంగీత విద్వాంసులు, యితరరంగాలలో ప్రముఖులు వుండగలరని పేర్కొన్నారు.

హైదరాబాద్ కేంద్రంచే వాణిజ్య ప్రసారాలు

రాగల మూడు నాలుగు నెలల్లో హైదరాబాద్ రేడియోకేంద్రం నుండి వాణిజ్య ప్రకటనలు ప్రసారంకాగలవని శ్రీ షా చెల్లడించారు.

ఏ భాషలో తన ప్రకటనలు ప్రారంభం చేయాలో ప్రకటనదారే నిర్ణయించుకోవాలని కేంద్రమంత్రి చెప్పారు.

వేతనంతో కరువు భత్యం విలీనం

పరిష్కర్తృత్వానికి నివేదనకు చవాన్ సంసిద్ధత

న్యూఢిల్లీ, ఆగస్టు 30 :

కరువుభత్యాన్ని వేతనంతో కలిపివేసే సమస్య పై వుద్యోగులతో కేంద్ర ప్రభుత్వం జరుపదలచిన చర్చలు విఫలమైతే ఈ సమస్యను పరిష్కర్తృత్వానికి నివేదించాలన్న వుద్యోగుల కోర్కెను తిరస్కరించబోమని దేశ వ్యవహారాల మంత్రి శ్రీ చవాన్ లోక్‌సభలో నేడు ప్రకటించారు.

అవసరం ప్రాతిపదికగా కనీస వేతనాలు నిర్ణయించాలన్న సమస్యపై ఉద్యోగులతో ప్రభుత్వం మరికొంత చర్చ జరుపదలచినట్లు కూడా శ్రీ చవాన్ ప్రకటించారు. అయితే యీ సమస్యను పరిష్కర్తృత్వానికి నివేదించ దలచలేదని ఆయన పునరుద్ఘాటించారు.

ఈ రెండు సమస్యలను పరిష్కర్తృత్వానికి నివేదించాలంటూ శ్రీ కన్వర్‌లాల్‌గుప్త (జనసంఘం) ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన చర్చలో ప్రసంగిస్తూ శ్రీ చవాన్ పై విధంగా పేర్కొన్నారు.

శ్రీ గుప్త తీర్మానాన్ని 140—78 ఓట్లతో సభవారు తిరస్కరించారు.

సంయుక్త సంప్రదింపుల నిబంధనావళి క్రింద కరువుభత్యం మిళితం చేసే సమస్యను పరిష్కర్తృత్వానికి నివేదించమనటానికి వీలు కలదు. అయితే అవసరం ప్రాతిపదికగా వేతనం నిర్ణయించే యుక్త సమస్య. దీనిని పరిశీలించేటప్పుడు ప్రభుత్వం రాజకీయ, పరిపాలన, ఆర్థిక సమస్యల నుద్దృష్టిలో పెట్టుకోవాలి. ఈ సమస్యను జాతీయ కార్మిక సంఘం యింకా పరిశీలిస్తూనే ఉన్నది అని శ్రీ చవాన్ వివరించారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి ఒక సూత్రం సూచించ వలసిందిగా శ్రీ ఎస్.ఎం. జోషీ (ఎస్. ఎస్. పి) అడుగగా శ్రీ చవాన్ బదులు చెబుతూ, ఉద్యోగులతో చర్చలు ఒకటికాని తాము యిదివరకే అనుకొన్నారనీ, చర్చిస్తేనే సమస్యకు తగిన పరిష్కారం కనుగొనగలమనీ పేర్కొన్నారు.

తీర్మానాన్ని వోటుకు పెట్టేముందు శ్రీ వాజపేయి, శ్రీ భూపేష్ గుప్త, శ్రీ ఎస్. ఎం. జోషీలు ప్రతిపాదించిన సవరణలు సభవారు తిరస్కరించారు.

శ్రీ కన్వర్‌లాల్ గుప్త తమ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, అవసరం ప్రాతిపదికగా వేతనం ఉండాలన్న సూత్రాన్ని భారతకార్మిక మహాసభ ఏకగ్రీవంగా అంగీకరించిందనీ, శ్రీ నందా కార్మిక మంత్రిగా ఉండగా అంగీకరించారనీ పేర్కొన్నారు.

ఈ సమస్యను ప్రశాంతంగా ఆలోచించాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అమర్‌సింగ్ సోహగ్ కోరుతూ, ఉద్యోగుల కోర్కెలు చెల్లించటానికి ప్రభుత్వం వద్ద నిధులు ఉన్నాయా అని ప్రశ్నించారు.

అస్సాం పునర్వ్యవస్థీకరణ

సెప్టెంబరు 12న ప్రభుత్వ నిర్ణయం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 30— అస్సాం పునర్వ్యవస్థీకరణపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని సెప్టెంబరు 12 వ తేదీనాటికి ప్రకటించగలదని దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో తెల్పారు.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ జి. జి. స్వెల్ అభ్యర్థనపై శ్రీ చవాన్ ఈ ప్రకటన చేశారు.

ప్రతికూలంగా 9 వోట్లు వచ్చాయి.

తీర్మానాన్ని ఉభయ కమ్యూనిస్టు పార్టీలు మాత్రం వ్యతిరేకించాయి.

సభవారు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని తీర్మాన ప్రతిపాదకుడు శ్రీ ద్వివేదీ కోరారు. లేయిలే కమ్యూనిస్టుపార్టీలు మాత్రం వోటింగ్ జరుగవలసి వచ్చుటకు పట్టుబట్టారు.

తీర్మానాన్ని బలపరుస్తున్నట్లు, పిలే ఈరోజు ఆకాశవాణి మంత్రి శ్రీ భగవత్ ప్రకటించారు. తరువాత వోటింగు జరిగింది.

ఈ తీర్మానాన్ని అగస్టు 14 వ తేదీన, అంటే ఆర్థిక దేశాల ఉనికి చెకోస్లావేకియాలో ప్రవేశించిన రోజున ప్రతిపాదించారు.

దుర్భిక్ష ప్రాంతాలలో ఆహార ధాన్యాలలూటీ: 55వ ందిఅరెస్టు

రహదార్లవెంట పోలీస్ గస్తీ ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 30: వరంగల్ జిల్లాలో దుర్భిక్షానికి గురియైన కొన్ని గ్రామప్రాంతాలలో నిన్న లారీలను అటకాయించి ఆహార ధాన్యాలను దోచుకొన్న నేరానికి 55 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

ఇంతవరకు యిరవైకి లూటీలు పదిజరిగాయని, ఇందులో 97 మందికి సంబంధం ఉన్నదని తెలిసింది.

రఘునాథపల్లి గ్రామంనుంచి 24 బస్తాల ఆహార ధాన్యాలతో హైదరాబాద్‌కు వెడుతున్న ఒక లారీని నిన్న జనగాంవద్ద కొందరు గ్రామస్థులు ఆపి లారీలోని బస్తాలను క్రిందకు దింపి మొత్తం ఆహారధాన్యాలను తమలో తాము పంచుకొని తీసుకు వెళ్ళినట్లు తెలిసింది.

పోలీసులు హుటాహుటిన అక్కడకు వెళ్ళి 15 బస్తాలు స్వాధీనపరచుకొన్నారు. జిల్లా, తాలూకా ముఖ్యపట్టణాలకు వెళ్ళే ప్రధాన రహదార్లపై పోలీసుగస్తీ ఏర్పాటు చేయబడింది.

కేంద్ర ప్రెస్ బిల్లు అమలులోకి వస్తే రాష్ట్రచట్టాలు వ్యర్థం

కేంద్ర మంత్రి కె. కె. షా ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 30 :

కేంద్ర ప్రభుత్వ ప్రత్యేకాధికారాల ప్రెస్‌బిల్లు ఆమోదించబడితే, దీనికి సంబంధించి రాష్ట్రాలుచేసే శాసనాలన్నీ నిరుపయోగం కాగలవని రేడియో, సమాచార శాఖమంత్రి శ్రీ కె కె షా నేడిక్కడ తెలియజేశారు.

నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో శ్రీ షా ప్రసంగిస్తూ, మత, ప్రాంతీయ దురభిమానాలకు సంబంధించిన వాదనలను నిరోధించి, దేశం ఐక్యతను, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించే లక్ష్యంకోసమే కేంద్ర ప్రెస్‌బిల్లు ఉద్దేశించ బడిందని, అంతే తప్ప ఇది రాజకీయ ప్రయోజనాలకు ఉద్దేశించినది కాదని వివరించారు.

"ఎలాంటి పరిస్థితిలోను పత్రికల స్వాతంత్ర్యాన్ని అరికట్ట గలదన్న ఆలోచన ఎవరూ పెట్టుకోవక్కరలేదని నేను హామీ యివ్వగలను. పత్రికలలో ఎవరైనా ఆటలాడటమంటే, దేశంతో చెలగాట మాడటమే అవుతుంది" అని కేంద్ర మంత్రి అన్నారు.

కేంద్ర ప్రెస్ బిల్లులో తగినన్ని రక్షణలు కలిగించ బడుతవని పత్రికలకు ఆయన హామీ యిచ్చారు.

ముందుగా సెన్సార్ విధించే వార్తలను, ప్రచురణకర్తలు, సంపాదకులు, జర్నలిస్టులు గల సంప్రదింపుల సంఘం పరిశీలిస్తుందని, రాష్ట్రాల స్థాయిలో కూడా ఇలాంటి సంఘాలు ఏర్పాటు కాగలవని ఆయన చెప్పారు.

ఈ బిల్లు ఆమోదించబడిన తర్వాత కూడా తుది రక్షణలు, ప్రభుత్వ సంస్థ కానటువంటి, ప్రధానంగా పత్రికా సంస్థల ప్రతినిధులలోనే ఏర్పాటు చేయబడినటువంటి భారత్ ప్రెస్ కౌన్సిల్ చేతిలోనే ఉండ గలవని మంత్రి చెప్పారు.

ప్రత్యేక అధికారాల బిల్లు తేవడానికి గల కారణాలను శ్రీ షా వివరిస్తూ, దేశంలో పత్రికలు పదేళ్ల నాటికంటె యిప్పుడు అభివృద్ధి చెందిన దశలో ఉన్నప్పటికీ, గత కొద్ది సంవత్సరాలుగా మత సంఘర్షణలు చెప్పరిల్లాయని, మనదేశ ప్రజాస్వామ్య సోషలిస్టు లక్ష్యానికి ప్రాతిపదికగా ఉన్న సంగీత విధానాన్ని ఎటువంటి పరిస్థితిలోనైనా రక్షించవలసి ఉన్నదని, ఈ దృష్టితోనే గత సమావేశంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం మత దురభిమాన దోరణులను అరికట్టే [illegible] పంజాబ్ చట్టం పద్ధతిలో ఒక శాసనం రూపొందించడం అవసరమని భావించినదని, ఆ తర్వాత శ్రీనగర్‌లో జరిగిన జాతీయ సమైక్యతా సభలో కూడా ఎటువంటి పరిస్థితి లోనైనాసరే దేశంలో మత తత్వాన్ని నిరోధించాలన్న ఏకాభిప్రాయం వెల్లడైనదని చెప్పారు.

పత్రికలు సమాజంలో ఒక పెద్ద ఆయుధం వంటిని కాబట్టి, కొన్ని పత్రికలను క్రమ శిక్షణతో ఉంచడంలో పత్రికలు విఫలమైనందున, మత దురభిమాన దోరణులను అరికట్టే కర్తవ్యాన్ని ప్రభుత్వమే అయిష్టంతోనే చేపట్టవలసి వచ్చిందని పత్రికలు అతిముఖ్యమైన సామాజిక సంస్థలని, సమాజం ప్రమాదంలో పడితే, పత్రికల స్వాతంత్ర్యం కూడా ప్రమాదంలో పడుతుందని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

చెక్ ప్రజలు స్వేచ్ఛ ఉద్యమానికి లోక్‌సభ సానుభూతి, మద్దతు

పెద్ద మెజారిటీతో అనధికార తీర్మానం ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 30:

చెకోస్లవేకియా రాజకీయ జీవితాన్ని ప్రజాస్వామ్య బద్ధం చేయటానికి సాహసవంతులైన చెక్ ప్రజలు నిర్వహిస్తున్న ఉద్యమానికి మద్దతును సానుభూతిని వ్యక్తి చేసే అనధికార తీర్మానాన్ని లోక్‌సభ నేడు పెద్ద మెజారిటీతో ఆమోదించింది

తీర్మానాన్ని ప్రజాసోషలిస్టు సభ్యుడు యస్. ఎస్. ద్వివేదీ ప్రతిపాదించారు. పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ అశోక్ మెహతా [illegible] బలపరుస్తూ చెకోస్లవేకియాను భారత ప్రజలు, ప్రభుత్వం, పార్లమెంటు సున్నితంగా గమనించటంతో స్పష్టంగా బలపర్చాలని విజ్ఞప్తి చేశారు.

ఎక్కడైనా సరే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ప్రమాదంలో పడితే [illegible] పట్టించకుండా వాటిని బలపర్చాలని శ్రీ మెహతా అన్నారు.

తీర్మానానికి అనుకూలంగా 117 వోట్లు, ప్రతికూలంగా 9 వోట్లు వచ్చాయి.

తీర్మానాన్ని ఉభయ కమ్యూనిస్టు పార్టీలు మాత్రం వ్యతిరేకించాయి.

సభవారు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని తీర్మాన ప్రతిపాదకుడు శ్రీ ద్వివేదీ కోరారు. లేయిలే కమ్యూనిస్టుపార్టీలు మాత్రం వోటింగ్ జరుగవలసి వచ్చుటకు పట్టుబట్టారు.

తీర్మానాన్ని బలపరుస్తున్నట్లు, పిలే ఈరోజు ఆకాశవాణి మంత్రి శ్రీ భగవత్ ప్రకటించారు. తరువాత వోటింగు జరిగింది.

ఈ తీర్మానాన్ని అగస్టు 14 వ తేదీన, అంటే ఆర్థిక దేశాల ఉనికి చెకోస్లవేకియాలో ప్రవేశించిన రోజున ప్రతిపాదించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
శ్రీశైలం హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు
మెకానికల్ సర్కిల్

టెండరునోటీసు నెం. TP/42/68

ఆఖరు తేది 27—11—68 సా. 3 గం.

శ్రీశైలం డాముసకు కేబులు మార్గములు నష్టయి చేసి వెంకొల్పి, పనిచేయునట్లు చేయుపనికై సీల్డు టెండర్లు, పై తేదీవరకు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు.డి. మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీ శైలం ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్ వారిచే అందుకొనబడి, అదే దినము సా. 4 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్ళు మరియు యితర డాక్యుమెంట్లు యీ ఆఫీసునుండి ఆఫీసు పని దినములలోను ఆఫీసు పని గంటలలోను 16—9—68తేదీమొదలు27—11—68 తేదీ మ. 1 గంటవరకు సెట్టు ఒకటికి (రు. 15.45) వదునైదు రూపాయల నలుబదియైదు పైసలు వంతున చెల్లించి పొందవచ్చును. ఈ డబ్బును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిమాండ్ డ్రాఫ్ట్‌గా, పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు, శ్రీశైలం ప్రాజెక్టు వారికి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీశైలం ప్రాజెక్టు టవున్‌షిప్ యందు చెల్లింపబడునట్లు తీసి పంపవలెను. టెండరు షెడ్యూళ్లు పంపనప్పుడు లేక ఆడ్మినిస్ట్రేటివ్ కారణములవలన టెండరు రద్దుచేసినప్పుడు తప్ప, టెండరు షెడ్యూళ్ళకై చెల్లించిన డబ్బు తిరుగజమ యివ్వబడదు.

ఎస్. జి. మాధవన్
సూపరింటెండింగ్ ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. మెకానికల్‌సర్కిల్,
శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ.

సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

ఆంధ్రప్రదేశ్‌నందలి వివిధ కేంద్రములకు వుడన్ క్రేట్లు (Wooden Crates) నష్టయి చేయుటకై, డి. జి. ఎస్. & డి. లేక కేంద్ర ప్రభుత్వ యితర డిపార్టుమెంటుల లేక రాష్ట్ర ప్రభుత్వముల రిజిస్టర్డు సప్లయర్లనుండి మేనేజింగ్ డైరెక్టర్, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, సి—90, సౌత్ ఎక్స్‌టెన్షన్ పార్ట్ II, న్యూఢిల్లీ—16 వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు కవర్ల మీద "వుడన్ క్రేట్సు సప్లయికి టెండరు" అని వ్రాయవలెను. టెండర్లు 16—9—68 తేదీ సా. 3 గంటలలోగా చేరవలెను. పని దినములలో ఏనాడైనను, పనివేళలలో రు. 5 (తిరుగుజమరాని మొత్తం) చెల్లించి, యీ క్రింద తెలిపిన ఆఫీసర్లనుండి షరతులు మరియు నిబంధనలతోగల టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

1. ది ఎగ్జిక్యూటివ్ యింజనీరు, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, బ్రాంచి ఆఫీసు, 3 వ వీధి, అభిరామపురము, మద్రాసు—18.
2. ది జాయింట్ డైరెక్టర్, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, 6—1—1063/4/ఎ, రాజభవన్ రోడ్, సైఫాబాద్, హైదరాబాద్.
3. ది డిప్యూటీ డైరెక్టర్, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, జీవన్ సహకార్ బిల్డింగ్, 5 వ ఫ్లోర్, 5, హెూమీజీవీధి, ఫోర్ట్, బొంబాయి—1.
4. ది డిప్యూటీ డైరెక్టర్, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ బ్రాంచి ఆఫీస్, 35, చిత్తరంజన్ అవిన్యూ, (6 వ ఫ్లోర్), కలకత్తా—12.
5. ది డిప్యూటీ సెక్రటరీ, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, జి—10, న్యూఢిల్లీ, సౌత్ ఎక్స్‌టెన్షన్, పార్టు II, న్యూఢిల్లీ—16.

ప్రతి టెండరుతో రు. 7000/— నగదుగా లేక డిమాండ్ డ్రాఫ్టుగా ధరావత్తు క్రింద చెల్లించవలెను. ఈ డబ్బును సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, న్యూఢిల్లీ—16 వారికి చెల్లించవలెను. టెండర్లు తేదీ 18—9—68 మ. 3 గంటలకు జి—10, న్యూఢిల్లీ, సౌత్ ఎక్స్‌టెన్షన్ పార్ట్ II, న్యూఢిల్లీ—16 నందు తెరువబడును. విజయము పొందిన టెండర్లకు ధరావతు డబ్బు టెండర్లు తెరిచిననాటినుండి 15 దినములలోగా లేక అటుపైన సాధ్యమైనంత త్వరలో వాపసు చేయబడును. davp 753 (3)/68

ఎజెంట్లు కావలె...

ఈ క్రింది పూళ్ళలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

పూరు జిల్లా
కపిలేశ్వరపురం — కృష్ణ,
మేనేజరు : ఆంధ్రపత్రిక

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి దేవస్థానము — ఆప్పికట్ల

టెండరు నోటీసు

బాపట్ల తాలూకా అప్పికట్ల గ్రామములో వేంచేసి యున్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి దేవస్థానములో యీ దిగువ పనులు చేయుటకు రిజిష్టర్డు కాంట్రాక్టర్ల వద్దనుండి 17—9—68వ తేదీ సాయంత్రము 5 గంటల లోపల సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు రేట్లు అయిటము వారీగా యివ్వవలయును. టెండరు షెడ్యూల్సు 15—9—68వ తేదీలోపల దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారి ఆఫీసులో యివ్వబడును. ప్రతి టెండరుదారు టెండరుతో సహా రూ. 500/— డిపాజిట్టు చెల్లించి టెండరు ఫారమునకు రశీదు జతపర్చవలయును. సదరు సీలు చేసిన టెండర్లను బాపట్ల ఎండోమెంట్సు లిమిస్టెంటుకమీషనరువారి ఆఫీసులో 18-9-68వ తేదీ ఉదయం 11 గంటలకు తెరువబడును. ఇతర వివరములు దేవస్థానము ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

పని వివరము:—వాహనశాల నిర్మించుట.
ఎస్టిమేటు మొత్తం:—రూ. 18,800.
డిపాజిటు మొత్తం: —రూ. 500.
పని పూర్తి చేయు కాలము:—4 నెలలు.

పొన్నూరు, 28—8—68 } కె. కృష్ణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

5½ శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిఋణం 1980

జారీ విలువ: రూ. 98-00 శాతం

1968 సెప్టెంబరు 2 వ తేదీన ఋణ సేకరణ ప్రారంభ మవుతుంది.

సుమారుగా రు. 11 కోట్ల మొత్తం విలువ గాగల నోటీసు లేకుండా ఋణ సేకరణను నిలిపివేస్తారు. అయితే ఎట్టి పరిస్థితిలోనూ 1968 సెప్టెంబరు 7 వ తేదీ పనిచేయు వేళ ముగింపు సమయాన్ని మించి ఋణ సేకరణ జరుగదు.

గమనిక: తేది 30—8—68 ఆంధ్రపత్రిక 5½ పేజీలోగల పై ప్రకటనయందలి 1968 కి బదులుగా 1969 ని 1968 గా సవరించి చదువుకొన మనవి.

ఆంధ్రలోని క్షామపీడిత ప్రాంతాల ప్రజలకు గరిష్ఠ సహాయం

లోక్‌సభలో ఆహారశాఖ సహాయ మంత్రి షిండే హామీ : రిగులు దిగుమతి చేసుకోనివ్వాలన్న రాష్ట్రప్రభుత్వ అభ్యర్థనకు సమరస

(న్యూఢిల్లీ, ఆగస్టు 29:)

దుర్భిక్ష పీడిత ప్రాంతాలలో ప్రజలకు "గరిష్ఠ సహాయం" లభింపజేయడం జరుగుతుందని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నిన్న లోక్‌సభలో హామీ ఇచ్చారు.

ఆంధ్ర ప్రదేశ్‌లోనూ, మైసూరు, మద్రాసు రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలోనూ నెలకొన్న దుర్భిక్ష పరిస్థితులను గూర్చి శ్రీ పి. వెంకట సుబ్బయ్య (ప్రతిపాదించిన లీర్మానానికి శ్రీ షిండే ప్రత్యుత్తరమిస్తూ సభ్యులు ఆందోళన చెంద నవసరం లేదనీ, పరిస్థితి అదుపులో ఉన్నదనీ తెలియ జేశారు.

బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో గడించిన అనుభవం దృష్ట్యా ఆకలి చావులు సంభవించ నిచ్చేది లేదని కూడా ఆయన అన్నారు.

ఆహార మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం జోక్యం కల్పించుకుంటూ, తలపని తలంపుగా వచ్చే విపత్తులను ఎదుర్కొనేందుకు అవసరమైన నిధులను ఫైనాన్స్ కమిషన్ సమకూర్చి నందువల్ల, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం సహాయక చర్యలకు పూనుకోవచ్చునన్నారు. ఇందుకు అవసరంగా అయ్యే ఖర్చును కేంద్రం భరిస్తుందని కూడా తెల్పారు.

తరచుగా దుర్భిక్షానికి లోనయ్యే ప్రాంతాలలో ధారీ, మధ్య తరహా, చిన్న నీటి పారుదల ప్రాజెక్టులను చేపట్టేందుకుగాను పథకాలను రూపొందించ వలసిందని రాష్ట్రాలను కేంద్రం కోరిందని శ్రీ షిండే చెప్పడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఆంధ్ర, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలోనూ కొన్ని ప్రాంతాలు తరచుగా దుర్భిక్షానికి గురి అవుతున్నాయనీ, ఆ ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధి కుంటుపడుతోందనీ, ఆ ప్రాంతాలకు ప్రత్యేక సహాయం అందించడం అవసరమనీ, నంచనీటి సరఫరాకు శాశ్వత పథకాలు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదనీ సభ్యులు విమర్శించారు.

శ్రీ తెన్నేటి సూచన

శ్రీ తెన్నేటి విశ్వనాథం (ఇండిపెండెంట్—ఆంధ్ర) మాట్లాడుతూ దేశంలో ఏ ప్రాంతంలో దుర్భిక్ష స్థితి ఏర్పడినా నివారించే పథకాలు రూపొందించుకుని అమలు పరచే జాతీయ యంత్రాంగాన్ని శాశ్వత ప్రాతిపదికపై ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ అద్భుత సహాయం (కాంగ్రెసు—రిజిస్ట్రేషన్) మాట్లాడుతూ, మన రాష్ట్రంలోని సభ్యుని ప్రాంతంలో గత ఏడేళ్ళుగా వర్షాలు లేవనీ, ఒక్క జైసల్మేర్ జిల్లాలోనే గత రెండు నెలలలో రెండు లక్షల పశువులు చనిపోయిన నని, మంచినీటి అన్వేషణకు గొట్టపు బావుల త్రవ్వకం పథకాల అమలుకు రాష్ట్రానికి కేంద్రం ఇతోధిక సహాయం చేయాలని అభ్యర్థించారు.

ఏ ప్రాంతంలో కరువు ఏర్పడినా వెంటనే సహాయ కార్యక్రమాలు అమలు జరపడానికి వీలుగా శాశ్వతమైన జాతీయ విధానమొకటి సహాయ నిధిని ఏర్పాటు చేయాలని శ్రీ ఎస్. వి. రాజశేఖరన్ (కాంగ్రెసు—మైసూరు) సూచించారు.

మద్రాసు రాష్ట్రంలో అనేక పాడి చెరువులు, ఇతర రిజర్వాయర్లు పూడిక పట్టిన వని, పూడిక తీయడానికి కేంద్రం ఆర్థిక సహాయం చేయాలని శ్రీ కిరత్సింగ్ (డి. ఎస్. కె.) కోరారు.

శ్రీ వై. ఈశ్వరరెడ్డి (మితవాద కమ్యూనిస్టు) మాట్లాడుతూ తగినన్ని నిధులతో క్షామ నివారణ సంస్థాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అనేక ప్రాంతాలలో ప్రజలు మంచినీటికోసం అయిదారు మైళ్లదూరం వెళ్లవలసిన స్థితి ఏర్పడిందని రిగ్గులు వెంటనే దిగుమతి చేయాలని కోరారు.

రిగ్గులు విడిభాగాలు కొనుగోలుకు అవసరమైన విదేశ మారక ద్రవ్యాన్ని మంజూరు చేయడం లక్ష్యాన్నవసరమని, మంచినీరు, ఖరీగేషన్ సౌకర్యాల కల్పనకు ఈ సహాయం అత్యవసరమని చెప్పారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి, కొంతమంది ఆంధ్రప్రదేశ్ మంత్రులు సభాపతి గ్యాలరీలో కూర్చుని చర్చను తిలకించారు.

శ్రీ ఎన్. పి. సి. నాయుడు (కాంగ్రెసు—ఆంధ్ర) మాట్లాడుతూ, ఆంధ్రలో రైతులకు కేంద్రం సహాయ పథకాలు, మంచినీటి కొరత ఏర్పడింపని, మంచినీటి సరఫరాకు కొత్త మార్గాల అన్వేషించడానికి ఎన్ని రిగ్గులను ఆంధ్రకు అరలించాలని కోరారు.

శ్రీ లిరుమలరావు (కాంగ్రెసు) మాట్లాడుతూ, కరవుపాతబడిన రాష్ట్రాలలో పరిస్థితిని అధిగమించడానికి ప్రభుత్వం గైకొనవున్న చర్యలేవో తాను తెలుసుకోగోరుతున్నానన్నారు.

దుర్భిక్షాన్ని శాశ్వతంగా నివారించడానికి పి. ఎల్. 480 నిధులను వినియోగించాలని శ్రీ ఆనందన్ నంబియార్ (సూర్యాన్సు) సూచించారు.

మొత్తం 16 రాష్ట్రాలలోను ఏడు రాష్ట్రాలలో క్షామ పరిస్థితి ఏర్పడినందున కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయ కార్యక్రమాలకు పూనుకోవాలని శ్రీ చింతామణి పాణిగ్రహీ (కాంగ్రెసు) విజ్ఞప్తి చేశారు.

దేశంలో తరచు క్షామ పరిస్థితి సంభవించడానికి ప్రభుత్వ లోపాలే కారణమని పరిస్థితిని స్వయంగా అంచనా వేయడానికి ప్రధాని తదితర కేంద్ర మంత్రులు దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటించాలని శ్రీ ఎస్. ఎం. కృష్ణ (పి. ఎస్. పి) కోరారు.

శ్రీ పి. గంగారెడ్డి (కాంగ్రెసు) మాట్లాడుతూ కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖవారు 1961లో బరిపిన సర్వే ప్రకారం మొత్తం దుర్భిక్షానికి గురి అయిన ప్రాంతంలో 60 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే కలదని వెల్లడైనదని చెప్పారు.

శ్రీ మహమ్మద్ ఇమామ్ (మైసూరు) మాట్లాడుతూ, మైసూరు రాష్ట్రంలో ఖరీఫ్‌పంట పూర్తిగా దెబ్బతిన్నదని గ్రామీణ ప్రజలు పస్తులతో అలమటిస్తున్నారని అందుచేత సహాయ కార్యక్రమాలను శీఘ్రతరం చేయాలని కోరారు.

శ్రీ జగన్నాథరావు జోషి (జనసంఘం—పెద్దపల్లి) మాట్లాడుతూ, ఆంధ్రలో 1961 లో 1188 చెరువులు గండిపడి పంట మునిగి రాయిలా వున్నాయి. పి. డబ్ల్యు. డి. క్రింద వున్న 145 చెరువులు పంటమునిగి నుంచారు అయి కొంత పని జరిగి డబ్బు లేక పని ఆగిపోయింది. జిల్లా పరిషత్ క్రింద వున్న 285 చెరువులు డబ్బు లేక కొంత పనికు పంటమునిగి జరిగిన పని నిలిచిపోయింది. జహీరాబాద్ తాలూకాలో మెదక్‌వాగు, పిర్జాదాగు, జోగులంపల్లి ప్రాజెక్టు, మనూరుల్లి ప్రాజెక్టుల క్రింద పని జరగడానికి 42 లక్షల రూపాయలు అవసరం. పని లేకుండా వున్న కైతాంగానికి అవసరం ఈ పనులు కూడా డబ్బు లేకనే నిలిచిపోయాయి.

పి. డబ్ల్యు. డి. చెరువులకు 25 లక్షలు అవసరం. పని లేకుండా వున్న కైతాంగానికి పాలు తాలు చేయడం కోర్టు భవనాలు త్రవ్వడం, రాస్తాలు వేయడం, మిగిలిన పనులు కల్పించాలి. ఎకానికి 700 రూపాయలుంటే వెయిరూపాయలవరకు పంటచెల్లిన్న ఎకరాలలో నష్టపోతోంది. 100 కి 60 మంది ప్రజలకు జీవనాధారం కల్పించాలి. 18 లక్షల పశువులు త్రాగడానికి నీరు, మేత దొరక్క గడ్డి సేకరణం కల్పించాలి. పంటపొలాలు పోగొట్టుకున్న స్వల్పకాలిక ఋణాలు, మధ్యకాలిక ఋణాలుగా మార్చాలి. మధ్యతరగతి రైతులకు అప్పులు కూడా యిప్పించాలి. పౌక ధరల దుకాణాలు గ్రామ ప్రాంతాలలో కూడా తెరిపించాలి."

—:o:—

'రోడ్ రోలర్ కేసు' నిందితులపై చార్జిషీటు దాఖలు

న్యూఢిల్లీ, ఆగస్టు 29—పబ్లిక్ ఎకౌంట్స్ సంఘం విమర్శకు గురియై, కొంతకాలం క్రితం పార్లమెంటులో చర్చింపబడిన "రోడ్‌రోలర్" కేసులోని నిందితులపై కేంద్ర నేర పరిశోధక విభాగంవారు కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు.

ఈ కేసులో నిందితులు కేంద్ర ప్రభుత్వానికి 2.16 కోట్ల రూపాయలవరకు నష్టం చేశారు.

నిందితులలో యునైటెడ్ ప్రావిన్సెస్ వాణిజ్య సంస్థ (కలకత్తా) అధ్యక్షుడు ఎస్. ఎం. వాహి, ఎక్సిక్యూటివ్ డైరెక్టరు ఆర్. ఎం. వాహి, ఇతర ఉద్యోగులు, ఆగ్రెండ్ ప్రాపర్టీస్ సంస్థవారు వున్నారు.

వీరిపై కలకత్తా ప్రత్యేక జడ్జి న్యాయస్థానంలో చార్జిషీటు దాఖలు చేశారు.

ఖమ్మం జిల్లాలో క్షామ పరిస్థితి

హీరాలాల్ మోరియా విజ్ఞప్తి

ఖమ్మం, ఆగస్టు 30—"ఖమ్మం జిల్లా అంతటా తీవ్రమైన అనావృష్టి పరిస్థితి నెలకొన్నది. వ్యవసాయ కూలీలు, సన్నకారు రైతులు, ఉద్యోగస్థులు నానాటికి ఆకలాన్ని అణచుకుంటూ ధరలకు తట్టుకోలేక పోతున్నారు. జిల్లాలోని ఎనిమిది తాలూకాలు అనావృష్టికి గురయినాయి. అన్ని పైర్లు యిండిపోయాయి. బిల్లాలో పెద్ద పెద్ద చెరువులు, పాలేరు, వైరాల ఎంటి వాటికి కూడా నీటి కొరత ఏర్పడింది. ఎనకే గ్రామాలలో త్రాగడానికి నీళ్ళు లభించడంలేదు. బియ్యం కిలో 1.50 పైసలవరకు అమ్ముతున్నారు. అది కూడా దొరకడం దుర్లభమైపోతున్నది. పెద్ద రైతులు, పర్తకులు, ధాన్యం దాచేసి, దొంగచాటుగా ఇతర ప్రాంతాలకు తరలించడాలు చేయాలని చూస్తున్నారు. వ్యవసాయ కూలీలు, ఇతర శ్రామికులు పనుల లేక, జీవనభద్రతకోసం రోడ్డు వెంట తిరుగుతున్నారు. ఇటువంటి స్థితిలో ప్రభుత్వం వెంటనే పూనుకొని నౌక డిపోలు, కరువు పనులు ప్రారంభించకపోయినట్లయితే శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితులు ఏర్పడే ప్రమాదం వున్నది." అని శాసన మండలి సభ్యుడు శ్రీ హీరాలాల్ మోరియా విజ్ఞప్తి చేస్తున్నారు.

—:o:—

విజయవాడలో కొత్తగా పాలపంపిణీ కేంద్రాలు

విజయవాడ, ఆగస్టు 30 : పాల పంపిణీ కేంద్రాల నిర్మాణానికి అయ్యే మొత్తం ప్రజలు పరోక్షంగా యిస్తే యిక్కడి ముఖ్యమైన ప్రాంతాలలో కొత్త పంపిణీ కేంద్రాలను ప్రారంభించే అంశం పరిశీలిస్తామని పాల సప్లయి అసిస్టెంటు కమిషనర్ తెలియజేస్తున్నారు.

—:o:—

శ్రీ శీలం సిద్ధారెడ్డి (ఇరిగేషన్ మంత్రి) 31 వ తేదీన బయలుదేరి ఖమ్మం వెళ్తారు. ఆ మర్నాడు ఆయన పాలేరు ప్రాజెక్టు ప్రారంభిస్తారు. 'పెనుబల్లి' సందర్శిస్తారు. సుమ్మకూరు ప్రాజెక్టు ప్రారంభిస్తారు. పార్థసారథిపురం లింగగూడెంలో పర్యటిస్తారు. పర్యటనానంతరం ఆయన అదే రాత్రి రాజధానికి తిరిగి వస్తారు.

మెదక్ జిల్లాలో అనావృష్టి

సహాయ కార్యక్రమాలకోసం పరిషత్ అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 30—మెదక్ జిల్లా వర్షాభావంవల్ల, దుర్భిక్షానికి లోనై, చాలా బాధకు గురి అయినందున, ఇత్తడేని ప్రజలకు జీవనాధారం కల్పించడానికి వెంటనే పనులు కల్పించాలని మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. జనార్దనరావు నిన్న హైదరాబాద్‌లో జరిగిన పత్రికా సమావేశంలో తెలియజేశారు.

శ్రీ జనార్దనరావు ఇంకా ఇలా అన్నారు: మెదక్ జిల్లాలో 8 తాలూకాలు, 1300 గ్రామాలు వున్నాయి. 12 న్నర లక్షల మంది ప్రజలు వున్నారు. 11 లక్షల 81 వేల ఎకరాల సాగు లాయక భూములు, ఒక లక్ష 82 వేల ఎకరాలలో పల్లపు పంటలు, 9 లక్షల 99 వేల ఎకరాలలో మెట్ట పంటలు పండుతున్నవి. మహబూబ్‌నగర్ పథకంలో, పల్లవాగుల క్రింద 20 వేల ఎకరాల భూములలో నాట్లు వేశారు. మంచినీరుమీద ఎలా వేంటి ఇప్పటివరకే ఈ చేలు మాడిపోయే ప్రమాదం వున్నది. మెట్టపంట మూడులక్షలఎకరాలలోనే ఏర్పాటు చేశారు. లంచులో జొన్న, మొక్కజొన్న పైకి రావడంలేదు. రాగులు, సిరిమలు, వెనరిపైర్లు కూడా దెబ్బ తిన్నవి.

"మెదక్ జిల్లాలో చిన్నవి పెద్దవి ఆరువేల చెరువులు వున్నాయి. క్రిందటి ఏడాది అనావృష్టివల్ల 1188 చెరువులు గండిపడి పంట మునిగి రాయిలా వున్నాయి. పి. డబ్ల్యు. డి. క్రింద వున్న 145 చెరువులు పంటమునిగి నుంచారు అయి కొంత పని జరిగి డబ్బు లేక పని ఆగిపోయింది. జిల్లా పరిషత్ క్రింద వున్న 285 చెరువులు డబ్బు లేక కొంత పనికు పంటమునిగి జరిగిన పని నిలిచిపోయింది. జహీరాబాద్ తాలూకాలో మెదక్‌వాగు, పిర్జాదాగు, జోగులంపల్లి ప్రాజెక్టు, మనూరుల్లి ప్రాజెక్టుల క్రింద పని జరగడానికి 42 లక్షల రూపాయలు అవసరం. పని లేకుండా వున్న కైతాంగానికి అవసరం ఈ పనులు కూడా డబ్బు లేకనే నిలిచిపోయాయి.

పి. డబ్ల్యు. డి. చెరువులకు 25 లక్షలు అవసరం. పని లేకుండా వున్న కైతాంగానికి పాలు తాలు చేయడం కోర్టు భవనాలు త్రవ్వడం, రాస్తాలు వేయడం, మిగిలిన పనులు కల్పించాలి. ఎకానికి 700 రూపాయలుంటే వెయిరూపాయలవరకు పంటచెల్లిన్న ఎకరాలలో నష్టపోతోంది. 100 కి 60 మంది ప్రజలకు జీవనాధారం కల్పించాలి. 18 లక్షల పశువులు త్రాగడానికి నీరు, మేత దొరక్క గడ్డి సేకరణం కల్పించాలి. పంటపొలాలు పోగొట్టుకున్న స్వల్పకాలిక ఋణాలు, మధ్యకాలిక ఋణాలుగా మార్చాలి. మధ్యతరగతి రైతులకు అప్పులు కూడా యిప్పించాలి. పౌక ధరల దుకాణాలు గ్రామ ప్రాంతాలలో కూడా తెరిపించాలి."

—:o:—

కాంతిలాల్ వ్యవహారం :

మొరార్జీనిజాయితీని శంకించ వీలులేదు

రాజ్యసభ నిర్ణయం : భూపేష్‌గుప్తా ఆరోపణలు నిజం కావని ఉపప్రధాని ఖండన

(న్యూఢిల్లీ, ఆగస్టు 30 :)

శ్రీ కాంతిలాల్ దేశాయ్‌కి లోగడ వ్యాపారసంస్థలతో సంబంధాలు వున్నందున ఆయన తండ్రి ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రవర్తనను శంకించవలసిన అగత్యం లేదని గత వారం లోక్‌సభలో మాదిరిగానే, నిన్న రాజ్యసభలోనూ నిర్ణయించబడింది.

శ్రీ కాంతిలాల్ వ్యవహారంపై సభలో సమగ్ర చర్చ జరిగిన పిమ్మట ఆయన ఉద్యోగపూర్వ తంతు ఇచ్చ జరిగింది. ఉప ప్రధాని రాజీనామా చేయాలని లేదా తమకు ప్రవర్తన పట్ల నిరసన తెలపాలని సభ్యుల సవరణ తీర్మానాలు సభవారు తిరస్కరించారు.

చర్చ సందర్భంలో కాంగ్రెసుసభ్యులు, ప్రతిపక్షాలలోని వామపక్షీయులంతా వాగ్వివాదానికి దిగారు.

చర్చను మితవాద కమ్యూనిస్టునాయకుడు భూపేష్‌గుప్తా ప్రారంభించారు.

శ్రీ కాంతిలాల్ దేశాయ్ వ్యాపార ప్రయోజనాలకోసం శ్రీ మొరార్జీ తన పదవిని, అధికారాన్ని దుర్వినియోగ పరచినందున ఆయన రాజీనామా చేయాలని శ్రీ గుప్తాతోపాటు ఎస్. ఎస్. పి, పి. ఎస్. పి. సభ్యులు వాదించారు.

తనపై చేయబడిన ఆరోపణలను శ్రీ మొరార్జీ గట్టిగా తిరస్కరిస్తూ, ఈ ఆరోపణలలో పసలేదనీ, తనపై జరుపుతున్న ఈ ఈ దాడి వెనుక ప్రతిపక్షాల రాజకీయ ప్రయోజనాలు కలవని అన్నారు.

నేడు ప్రతిపక్ష సభ్యులు తమ వాదాన్ని వివరించడంలో శ్రీ కాంతిలాల్ దేశాయ్‌కి సంబంధంగలఒక వ్యాపార సంస్థ వ్యవహారాలపై పి. బి. ఐ. దర్యాప్తు గురించి నిన్న సభలో దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ తెలిపిన రెండు అంశాలను ఉదహరించారు.

1964 లో జరిపిన దర్యాప్తులో క్రిమినల్ నేరంలేదని తెలుసుకున్న మీదట దర్యాప్తు ముగించబడిందని శ్రీ చవాన్ చెప్పారు.

ఆ సంస్థలోని తన వాటాలను శ్రీ కాంతిలాల్ దేశాయ్ విక్రయించినప్పుడు చాలా డబ్బు గడించారని అనాడు శ్రీ మొరార్జీకి ఆంతరంగిక కార్యదర్శిగా వున్న శ్రీ టాంపే, ఆ సంస్థకు లైసెన్సులు పంజూరు చేసిన విధానాన్ని ఒక అధికారికి వ్రాసిన లేఖలో తెలియజేశారని శ్రీ చవాన్ మొన్న తన ప్రకటనలో చెప్పారు.

నిన్న చర్చలో శ్రీ చవాన్ జోక్యం చేసుకుని మొన్నటి తన ప్రకటనలో అసాధారణ విషయం కలదని సూచించలేదన్నారు. శ్రీ మొరార్జీ నిజాయితీ శంకించ వీలులేనిదని శ్రీ చవాన్ ప్రశంసించారు.

మంత్రికి వచ్చే లేఖలకు సమాధానాలు వ్రాయడం సామాన్యమే పద్ధతే గనుక, శ్రీ టాంపే లేఖ వ్రాయడం పొరపాటుకాదని శ్రీ మొరార్జీ, కాంగ్రెసు సభ్యులు వాదించారు.

'ఫర్మెంట్ హాగ్నెట్ లిమిటెడ్' అనే కంపెనీలోని తన వాటాలను శ్రీ కాంతిలాల్ దేశాయ్ హెచ్చుధరకు విక్రయించడం కూడా అసాధారణ విషయమేమీకాదని, పేరుగల సంస్థల వాటాలకు హెచ్చుధర పలకడం సామాన్యమే వ్యాపార పద్ధతేనని వీరు పేర్కొన్నారు.

ప్రతిపక్షాల ఆరోపణలు నిజమని తాను భావిస్తే తాను చేసిన తప్పుకు ప్రతిఫలంగా తగు చర్య గైకొనేవాడినని, కాని తాను ఎలాంటి పొరపాటు చేయలేదని శ్రీ మొరార్జీ పేర్కొన్నారు.

"దుమ్ము మీదపడినప్పుడు శరీరానికి కొంత అంటుకొనడం సహజం. ఆదుమ్మును కడిగివేసుకుని పరిశుభ్రంగా వుండవచ్చు" అని ఉప ప్రధాని చెప్పారు.

అసలు ఈ తీర్మానాన్ని చర్చకుఅనుమతించే విషయంలో సభాధ్యక్షుని అభిప్రాయంలో తాను ఏకీభవించకపోయినప్పటికీ తాను ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని ఇలాంటి విషయాలను బయటకు తెచ్చి చర్చించడంవల్ల సముచిత వ్యక్తులు స్వప్రయోజన అభిప్రాయానికి వచ్చే అవకాశం వుంటుందని కూడా ఆయన అన్నారు.

శ్రీ మొరార్జీ ప్రసంగించిన తర్వాత రెండు సవరణ తీర్మానాలు సభవారు త్రోసివేస్తూ తీర్మానం ఆమోదించారు.

భూపేష్‌గుప్తా ఆరోపణలు

ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ తన నిజాయితీని రుజువు పరుచుకోడానికి వెంటనే రాజీనామా చేయాలని నేడు రాజ్యసభలోమిత వాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా సూచించారు.

శ్రీ మొరార్జీ కుమారుడు శ్రీ కాంతిలాల్ దేశాయ్‌కి గుత్త వ్యాపార సంస్థలతో సంబంధాలు కలవని, అందుచేత శ్రీ కాంతిలాల్ ఆర్థిక మంత్రికి సహాయకుడుగా పనిచేయడం ఎంతవరకుఅవుచిత్యమని శ్రీ గుప్తా ప్రశ్నించారు.

శ్రీ మొరార్జీ, తన కుమారునికి వ్యాపార ప్రయోజనాలుగల సంస్థలకు 1963ఆగస్టుకు ముందు, ఆ తర్వాత అనగా ఆర్థిక మంత్రి అయిన తర్వాత కూడా అడ్వాన్సులు మంజూరు చేశారని భూపేష్‌గుప్తా ఆరోపించారు.

కాంతిలాల్ వ్యవహారంపై చర్చను ప్రారంభిస్తూ ఆయన పై విషయాలు చెప్పారు.

శ్రీ కాంతిలాల్ దేశాయ్ ఆయన భార్య, శ్రీ మొరార్జీ దేశాయ్ ఉప ప్రధాని కావడం వల్ల ఆయనవంటి నేరుగా ఆర్థికమైన ప్రయోజనాలు పొందుతున్నారని, మాజీ ఆర్థిక మంత్రిగా పున్నప్పుడు కూడా తన కుమారుని నుంచి వేరు కాలేదని శ్రీ మొరార్జీయే ప్రకటించారని ఆయన అన్నారు.

శ్రీ మొరార్జీ దేశాయ్ తన స్వంత నిధుల నుంచి 56 వేల రూపాయలు, ఒక విద్యా ధర్మ సంస్థనుంచి 86 వేల రూపాయలు, "బొంబాయి ఇండస్ట్రియల్స్ అండ్ కెమికల్స్ కంపెనీ"కి అడ్వాన్సు ఇచ్చారని శ్రీ గుప్తా ఆరోపించారు. "బొంబాయి జనరల్ అండ్ ట్రేడింగ్ కంపెనీకి పై సంస్థలో 75 శాతం వాటా ప్రయోజనాలు కలవని, శ్రీ కాంతిలాల్ దేశాయ్, ఆయన భార్య వార

22 మందిని చంపిన హత్యోన్మాది

బొంబాయి పోలీసు అధికారి వెల్లడి : నిందితుడు దక్షిణాది వ్యక్తిగా ప్రకటన

బొంబాయి, ఆగస్టు, 30 :

బొంబాయిలో వరుసగా హత్యలు చేసినట్లు అనుమానించబడి, అరెస్టు చేయబడిన సింధీ దాల్వాయ్ అనే రామన్ రాఘవ్ 1951 నుంచి తాను బొంబాయిలో మొత్తం 22 హత్యలు చేసినట్లు పోలీసులముందు అంగీకరించాడని, నగర పోలీసు కమిషనర్ శ్రీ ఇ. ఎస్. మోదక్ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

ఈ సమావేశానికి విలేఖరులు విశేష సంఖ్యలో హాజరైనారు.

ఆగస్టు 27న తేదీన నిందితుని అరెస్టుచేయడం జరిగింది. ఇటీవల 12 మంది హత్యలకు, మరి ముగ్గురిని గాయపర్చడానికి సంబంధించిన 9 కేసులపై ఈ అరెస్ట్ జరిగింది.

1965లో పదిమంది హత్య, 9 మందిని గాయపర్చడానికి సంబంధించిన 19 కేసుల్లో అతనికి పాత్ర ఉంది.

పోలీసులు అతనివద్దనుంచి నాలుగు కత్తులు, రెండు ఈటెలవంటి వస్తువులు కూడా స్వాధీనపర్చుకున్నారు.

ఉత్తర బొంబాయిలోని ఒక తాకట్టు వ్యాపారి వద్ద నిందితుడు తాకట్టు ఉంచిన పెక్కు దొంగ వస్తువులనుకూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిలేఖరులకు చూపబడిన ఈ వస్తువుల్లో శస్త్రచికిత్సా పరికరాలు, చేతి గడియారాలు, గోడ గడియారం, వెండి పాత్రలు, బంగారపు గొలుసులు, గుడ్డలు, గొడుగులు ఉన్నాయి.

నిందితుడు నీలిరంగు గొడుగులనే దొంగిలించాడని, నీలం రంగు లాగులు, బుష్‌షర్ట్‌లు అతనికున్నవని, అందువల్ల అతనికి నీలం ఇష్టమైన రంగుగా కనిపిస్తున్నదని శ్రీ మోదక్ పేర్కొన్నారు.

నిధితును అరెస్టు చేసిన కొద్ది గంటల్లో ఈ వస్తువులను స్వాధీన పర్చుకోవడం జరిగిందనీ ఆయన తెలిపారు.

నిందితుని త్వరలోనే వైద్యునిచేత పరీక్ష చేయించడం జరుగుతుందని శ్రీ మోదక్ చెప్పారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు అతను స్పష్టమైన సమాధానాలే ఇస్తున్నాడని ఆయన అన్నారు.

బొంబాయి, పూనా నగరాల్లో నిందితుడు పెక్కు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాడని, ఈ ఏడాది మే నెలలో విడుదలైనాడని, అప్పటినుంచి బొంబాయిలో విచిత్రమైన హత్యలు జరుగడం సాగించాడని ఆయన వివరించారు.

1951 నుంచి నిందితుడు పదిన నిండకుగాను 13 సంవత్సరాల జైలుశిక్ష అనుభవించాడు.

తన పేరు సింధిదాల్వాయ్ అని పోలీసుల ప్రశ్నించినప్పుడు నిందితుడు చెప్పాడని పోలీసు కమిషనర్ అన్నారు. అతడు 1927లో తిరుచిరాపల్లి జిల్లాలోని కొంగాడి గ్రామంలో జన్మించాడు. 5 సంవత్సరాల వయస్సులో ఉండగా అతను తల్లిని కోల్పోయాడు. 17 సంవత్సరాల వయస్సులో తండ్రిని కోల్పోయాడు. అతనికి వివాహమైంది. బిడ్డకూడా ఉంది. ఒక ఏడాది తర్వాత అతని భార్య, బిడ్డ కూడా మరణించారు.

ఒంటరిగాడైన తర్వాత, ఉద్యోగం కోసం అతను 1946లో బొంబాయి వచ్చాడు. నగరంలోని ఒక జవుళి మిల్లులో అతను రెండు సంవత్సరాలపాటు పనిచేశాడు.

నిందితుడికి తమ గ్రామదేవత అయిన 'నిద్ది అయినా'' పేరు పెట్టబడిందని పోలీస్ కమిషనర్ చెప్పారు. తనకొక సోదరి ఉన్నదనీ, ఆమె తన స్వగ్రామములో ఉన్నదనికూడా నిందితుడు పోలీసులతో చెప్పాడు.

నిందితుడికి 1930 ప్రాంతాలలో లండన్‌లో 11 మందికి పంచి ఏనాటికీ పట్టుబడకుండాపోయిన జాన్ అనే వ్యక్తికి సామ్యం కలదని శ్రీ మోదక్ అన్నారు. దాని ఈ కేసులో నిందితుడు చాల త్వరగా పట్టుబడ్డాడంటూ, ఆయన నగర పోలీసులను, సిబ్బందిని అభినందించారు. (యు.ఎన్.ఐ.)

1951 నుంచి బొంబాయిలో లాసు వందలాది దొంగతనాలు కూడా చేశానని సింధిదాల్వాయ్ అంగీకరించాడు.

ఆగస్టు 27 న తేదీ ఉదయం కేంద్రబొంబాయిలోని బెండిబజార్ ప్రాంతంలో షేవ్‌మెంట్‌మీద అతను నడిచిపోతుండగా, జస్ట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అలెక్స్ పిదూతో అతను అరెస్టు చేశారు.

దోషిని పట్టుకోవడంకోసం పోలీసుశాఖ 7 వందలమందిని నియోగించింది. ఇతని కార్యకలాపాల కారణంగా ఉత్తరబొంబాయి ఇటీవల్లో భయాత్రాస్థితి ప్రవర్తిల్చింది. పలాదిమంది భయంతో రాత్రుల్లో నిద్రకూడా పోలేదు. (యు. ఎన్. ఐ)

చెక్‌పై రష్యా దండయాత్ర

ఇటలీ వ్యాఖ్య

రోమ్, ఆగస్టు 30 : చెకోస్లావాకియాపై తీవ్రమైన తోరణితో జరిగిన దాడిమూలంగా అన్ని కమ్యూనిస్టుపార్టీలు గుణపాఠం నేర్చుకోవాలని ఇటలీనుంచి పెద్ద కమ్యూనిస్టు పార్టీ అయిన ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ నిన్న హెచ్చరించింది.

కమ్యూనిస్టు ఐక్యతకోసం, సోవియట్, దాని మిత్రరాజ్యాల సేనలు వెంటనే చెకోస్లావాకియానుంచి వైదొలగాలని పార్టీ పేర్కొన్నది.

చెకోస్లావాకియా తన ప్రజాస్వామ్యీకరణ కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగించగలదన్న ఆశాభావాన్ని పార్టీ వ్యక్తం చేసింది.

హత్యల్లో రికార్డు

బొంబాయి, ఆగస్టు 30 : హత్యోన్మాది సింధీదాల్వాయ్ బొంబాయిలో 22 హత్యలు, దేశంలోని యితర ప్రాంతాలలో 20 హత్యలు చేసి, 13 సంవత్సరాల జైలుశిక్ష అనుభవించి నేరాలు చేయడంలో రికార్డు స్థాపించాడు!

కత్తుల నుంచి, గునపాల వంటి ఆయుధాలదాకా రకరకాల ఆయుధాలు అతను ఉపయోగించాడు. లాభంకోసం అతను హత్యలు చేశాడని పోలీసువారు అన్నారు. అయితే పేదప్రజలు నివసించే మురికివాడల్లోనే అతను యిళ్ళ తుడ్డలు కొట్టడం, హత్యలు చేయడం ఎందుకు పాల్గొనాడో వారికి అంతు పట్టడంలేదు! (యు. ఎన్. ఐ.)

సెప్టెంబరు 19 న కేంద్రోద్యోగుల సమ్మె

నిర్వహణకు రాష్ట్ర విభాగపు ఉపసంఘం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 30 : సెప్టెంబరు 19వ తేదీన కేంద్ర ఉద్యోగుల సమ్మెకు జరుపనున్న సమ్మెను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించటానికై ఆంధ్రప్రదేశ్ కేంద్ర ఉద్యోగుల విభాగం వారు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ ఎల్. దామోదరరావు కన్వీనరుగా 29 మంది సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్ విభాగం కార్యవర్గం మొన్న శ్రీ సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన ఎకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో సమావేశమై యీ సంఘాన్ని ఏర్పాటు చేశారు. తంతి తపాలా, ఆడిట్ ఎకౌంట్సు, భారత సర్వే, ఆర్మీ యరాజికల్ సర్వే, జియాలాజికల్ సర్వే, మెడికల్ స్టోర్సు, పారయాన, ఆదాయపు పన్ను శాఖలతో సహా 29 కేంద్ర శాఖల ఉద్యోగ ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొన్నారు.

వేతనాల సవరణను కేంద్ర ప్రభుత్వం నిరాకరించాన్ని శ్రీ సత్యనారాయణరెడ్డి తమ ప్రసంగంలో విమర్శించారు. మూడవ వేతన సంఘాన్ని నియమించాలంటూ అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ చేసిన విజ్ఞప్తి, కేవలం వేతనాల స్థంభనకేనని కూడా ఆయన విమర్శించారు.

—:o:—

హైదరాబాద్‌లో గోడ కూలి ఒకని మృతి

అయిదుగురికి ప్రమాద పరిస్థితి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 30—అబిడ్స్ రోడ్డులో నేటి ఉదయం ఒక భవనం గోడ కూలిన సందర్భంలో ఆ శిథిలాలనుంచి ప్రమాదమైన గాయాలతో అయిదుగురిని, ఒక మృతదేహాన్ని అగ్నిమాపక దళంవారు, పోలీసులు వెలికి తీశారు.

హోటలుకు ప్రక్కగా ఒక చిన్న భవనం నిర్మాణంలో ఉంది. కొత్త భవనం కట్టాలని 10, 15 అడుగులలోతు పునాది తవ్వే కార్యక్రమం చాలరోజులనుంచి సాగుతున్నది. నేటి ఉదయం ఆరుగురు కూలీలు పనితో ప్రవేశించారు. ఉదయం 9 గంటలకు త్రవ్వకం సాగుతున్నది. ప్రక్కన ఉన్న హోటలు పెద్ద గోడ కూలింది. ఆరుగురు కూడా శిథిలాలలో చిక్కుకుపోయారు.

సమాచారం తెలియగానే స్థానిక పోలీసులు హుటాహుటిని అక్కడకు వెళ్ళారు. అగ్నిమాపక దళం వారికి ఫోర్‌స్టేషన్ చెన్నయ్య సమాచారం అందచేశారు. వారు వెంటనే 9.15 గంటలకు అక్కడకు వచ్చారు. డైరెక్టర్ సైయీద్ హుసేన్ నాయకత్వంలో శిథిలాలను తొలగించే పని ప్రారంభించారు. 11.15 గంటలవరకు ప్రమాదకర స్థితిలో అయిదుగురు కూలీలను వెలికితీశారు. వారిని ఉస్మానియా ఆసుపత్రికి అంబులెన్సులో పంపారు. ఒక కార్మికునికి ప్రాణం పోయింది. ప్రథమ చికిత్స చేయడానికి కొందరు డాక్టర్లు, నర్సులు అక్కడకు వచ్చారు.

పోలీసు కమిషనర్ శ్రీ బి. కల్యాణరావు, డిప్యూటీ కమిషనర్ శ్రీ సుబ్రహ్మణ్యం, అసిస్టెంటు కమిషనర్ శ్రీ రాయుడ్యులు ప్రమాద స్థలిని సందర్శించారు. అక్కడ ఎక్కువగా జనం గుమిగూడడంవల్ల రాకపోకలకు యిబ్బంది కలిగింది. రాకపోకలను క్రమబద్ధం చేయడానికి పోలీసులు శ్రమించారు.

అయిదుగురు కార్మికులపరిస్థితి ప్రమాదంగా ఉంది.

ఆ భవనం షేక్ అనే వ్యాపారిది. నిర్మాణం కొద్దిరోజులక్రిందటనే ఆయనను అబిడ్ పోలీసు స్టేషనుకు పిలిపించారు.

10 వేల ట్రాక్టర్లు 4 వేల మరనాగళ్లదిగుమతి

కేంద్రం నిర్ణయం : మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 30)

రాబోవు కొద్ది నెలల్లో 10 వేల ట్రాక్టర్లను దిగుమతి చేసుకోవడానికి చేసుకోనబోతున్నట్లు కేంద్ర ఆహార సహాయ మంత్రి శ్రీ షిండే నేడు రాజ్యసభలో ప్రకటించారు.

రూపాయి మూలకం ప్రాంతాలనుండి యీ ట్రాక్టర్లను ఆఫీసుగా దిగుమతి చేసుకొంటున్నట్లు గూడ సహాయమంత్రి తెలియజేశారు.

శ్రీ జంక్ మెహరీదాస్ వేసిన ప్రశ్నకు శ్రీ షిండే సమాధానం చెబుతూ, యీ సంవత్సరం 4000 మరనాగళ్ళను దిగుమతి చేసుకొనాలని గూడా ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ షిండే తెలిపారు.

దేశంలో 63000 ట్రాక్టర్లు అవసరమైనట్లు అందనా వేసినట్లుగూడా శ్రీ ఎస్. కె. నైశంపాయిస్ ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం లైసెన్సుల విధానాన్ని సడలించిన కారణంగా 20 వేల ట్రాక్టర్లు ఉత్పత్తి కాగలవని భావిస్తున్నట్లు గూడా శ్రీ షిండే అన్నారు.

ట్రాక్టర్ల ఉత్పత్తి సరఫరాలలోగల ఇబ్బందులే ప్రభుత్వాన్ని ముఖ్యంగా ఎదుర్కొంటున్నవని శ్రీ కృష్ణకాంత్, శ్రీ ఆనందన్, శ్రీ కుక్కర్ వేసిన అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా మంత్రి తెలిపారు.

ట్రాక్టర్ల ఉత్పత్తిపై లైసెన్సుల పద్ధతి తొలగించినందున రుమేనియా, బల్గేరియా యితరదేశాల సహకారంతో ట్రాక్టర్ల ఉత్పత్తికై అనేక సంస్థలు దరఖాస్తులు పెట్టుకున్నవి. వీని పరిశీలనతో పున్నాయి. ఉత్పత్తి కార్యక్రమం క్రమంగా జరుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీ షిండే తెలిపారు.

రష్యనుండి ట్రాక్టర్లను దిగుమతి చేసుకుని వ్యవసాయదారులకు సంపిణీ చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే వీటి దిగుమతిలో యిబ్బందులు ఏర్పడ్డాయి. అందుచేత యీ కార్యక్రమం కొనసాగలేదు అని శ్రీ షిండే పేర్కొన్నారు.

రష్యా ట్రాక్టర్ల సంపిణీ బ్లాక్‌మార్కెటింగ్ పున్నట్లు ఫిర్యాదులు వచ్చినందున వాటిని ప్రభుత్వ సంస్థల ద్వారానూ, రాష్ట్రప్రభుత్వాల ద్వారానూ మాత్రమే సంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు శ్రీ షిండే వివరించారు.

పరిహద్దులో ఉద్రిక్తత తగ్గింపు చర్యలు

భారత పాక్ సీనియర్ అధికారుల అంగీకృతి

లమ్బుతసర్, ఆగస్టు 30 : భారత పాకిస్తాన్ దేశాలలోని భద్రతా దళాల సీనియర్ అధికారులు మొన్న జరిపిన సమావేశంలో పరిహద్దులో దొంగతనాలు, సంఘటనలు, నేరాలను నిరోధించడానికి కఠిన చర్యలు తీసుకొనాలని నిర్ణయించారు.

స్వరన్‌సింగ్—షేక్ బన్దంలోని భూపరిధి నిబంధనలను గట్టిగా అమలు చేయటానికి కూడా నిర్ణయించారు.

నాగార్జున సాగర్ ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధి సంస్థ

లఘు పరిశ్రమల శిక్షణా సంస్థ సిఫార్సు

హైదరాబాద్, ఆగస్టు 30 : నాగార్జున సాగర్ ప్రాజెక్టు పనులను వినియోగించుకొంటూ, వ్యవసాయ కార్యకలాపాలకు దోహదం చేయగల నాగార్జునసాగర్ పారిశ్రామిక అభివృద్ధిసంస్థను నెలకొల్పాలని లఘుపరిశ్రమల అభివృద్ధి శిక్షణసంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

రాష్ట్రప్రభుత్వం సూచనపై దేశానికి అంతటికీ సంబంధించిన ఈ లఘుపరిశ్రమల అభివృద్ధి శిక్షణసంస్థ, సర్వే జరిపి ప్రభుత్వానికి అందజేసిన నివేదికలో పై విధంగా సిఫార్సు చేయబడింది.

ప్రాసెసింగ్ పరిశ్రమలకు, జవుళిపరిశ్రమకానికి, ఎరువుల కర్మాగారానికి నుంచి అవకాశాలున్నవని నివేదికలో పేర్కొన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి రు. 81 కోట్ల పెట్టుబడితో ఒక బృహత్ ప్రణాళికను సర్వే నివేదికలో సూచించారు.

బియ్యం మిల్లులు, వేరుశనగనూనెమిల్లులు, నుబ్బులు, జవుళిమిల్లులు, ప్రత్తి, నూనె, స్ప్రేయర్‌లు, డస్టర్‌లు, ఎరువుల మొదలైన వ్యవసాయాధారం పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం ఇవ్వబడింది.

నాగార్జునసాగర్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ వివిధ పారిశ్రామిక పథకాలను తయారు చేసి నిర్వహించగల స్థానబలగల్గి ఉండాలని లఘుపరిశ్రమల అభివృద్ధి శిక్షణసంస్థ తన నివేదికలో పేర్కొన్నది.

అవసరమైన పెట్టుబడిని ప్రజల నుంచి అప్పులు తీసుకోవటం ద్వారా కొంత వరకు, ఆర్థిక సంస్థల ద్వారా మిగిలిన పెట్టుబడి ద్రవ్యాన్ని ఈ నాగార్జునసాగర్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ సమకూర్చుకొనగలిగి ఉండాలనికూడా నివేదిక పేర్కొన్నది.

రవాణా కమ్యూనికేషన్‌లను మెరుగు చేయటం, శిక్షణా సౌకర్యాలను, కర్మాగారాలకు తగిన స్థలాలను అభివృద్ధి చేయటం మొదలైన సౌకర్యాలను ఆ ప్రాంతంలో అభివృద్ధి చేయాలనికూడా నివేదిక పేర్కొన్నది.

మొదటి దశ పూర్తి అవటంతో, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, గుంటూరు, నల్గొండ కంభంమెట్టు (ఖమ్మం), నెల్లూరుజిల్లాలలో 14.6 లక్షల ఎకరాల ఆయకట్టుకు తోడ్పడుతుంది. రు. 215 కోట్ల విలువైన పంటను ఉత్పత్తి చేస్తుంది. 1976—77 నాటికి అదనంగా 18.21 లక్షల టన్నుల ధాన్యం వేరుశనగ, ప్రత్తి, మిర్చి ఈ వాణిజ్య పంటలు సుమారు 6 లక్షల టన్నుల ఉత్పత్తి జరుగుతుంది.

భూమిని సాగుకు లాయకీ చేయటానికి

పార్లమెంటే విదేశీ ద్రవ్యం స్వీకరణ

పార్లమెంటు వచ్చే సమావేశంలో వివరాల ప్రకటన : చవాన్ హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 30.

రాజకీయ సహాయాలు స్వీకరించిన విదేశీ ద్రవ్యం వివరాలపై పార్లమెంటు వచ్చేసమావేశంలో ప్రకటన చేయగలమని, విదేశీయాంగమంత్రి శ్రీ చవాన్ నేడు లోక సభలో హామీ యిచ్చారు.

శ్రీ రఘువీర్‌సింగ్‌శాస్త్రి ప్రశ్నకు జవాబిస్తూ, నేరపరిశోధకసంస్థ సమర్పించిన నివేదిక ప్రభుత్వ పరిశీలనలో వున్నదని ఆయన తెలిపారు.

పి. ఎల్. 480 నిధులనుంచి విదేశీ ద్రవ్యాన్ని కాంగ్రెస్ పెద్ద ప్రమాణంలో స్వీకరిస్తున్నదని కొందరు ప్రతిపక్ష సభ్యులు ఆరోపించగా, పెక్కు రాజకీయపక్షాలపై వచ్చిన ఆరోపణలను ప్రభుత్వం గుర్తించిందని శ్రీ చవాన్ అన్నారు. ఈ ఆరోపణలను నమ్మితే రాజకీయపక్షాలన్నీ గాజాయింట్ రోనే నివసిస్తున్నవని, ఒకరిపై ఒకరు రాళ్ళు రువ్వుకోవడం మంచిది కాదని అనుకోవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

విదేశాలనుంచి అందిన నిధులు, జూబిలీలను గురించి పార్టీలు లెక్కలు వ్రాసివుంచినవా అని అడగ్గా, యిని తనిఖీ చేయడానికి ప్రభుత్వానికి సాధనాలేమీ లేవని శ్రీ చవాన్ జవాబిచ్చారు.

విదేశీ విరాళాలను నిరోధించవలసిందేనన్న శ్రీ కె. కె. నాయర్‌తో దేశీయాంగమంత్రి ఏకీభావం ప్రకటించారు.

రాజకీయపక్షాల బహుళత్వం లెక్కలను పరిపుష్టమే తనిఖీ చేయించాలని పెక్కుమంది సభ్యులు సూచించారు. రాజకీయపక్షాలు రిజిస్టర్ అయితేతప్ప యిది సాధ్యం కాదని శ్రీ చవాన్ జవాబిచ్చారు.

రాజకీయ అవసరాలకోసం విదేశీద్రవ్యం వినియోగించబడితే జాతీయప్రగతి దెబ్బతింటుందని శ్రీ శాస్త్రి అన్నారు.

పెక్కుమందిసభ్యులుకాంగ్రెస్‌మీద, ఇతర రాజకీయపక్షాలమీద ఆరోపణలు చేయడం సాగించగా, ఆరోపణలు చేసినవారు పూచీహామీపై నాటిపై వివరాలు తెలిపించవచ్చునని శ్రీ చవాన్ అన్నారు. (యు. ఎన్. ఐ.)

ఢిల్లీ వీధులలో బిచ్చమెత్తుతున్న ఆంధ్ర "అన్నపూర్ణ"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఆగస్టు 30 : "అన్నపూర్ణగా పేర్కొన్న చేత అభివర్ణించబడిన ఆంధ్రప్రదేశ్ నేడు ఢిల్లీ వీధులలో బిచ్చమెత్తుతున్న"దని, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ లోకసభలో పేర్కొన్నారు.

ఆంధ్రలో దుర్భిక్ష పరిస్థితులపై జరిగిన చర్చలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఆంధ్రలో దుర్భిక్ష పీడిత ప్రజలకు సహాయం చేయవలసిందిగా కోరుతూ, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇప్పుడు ఢిల్లీలో ప్రయాణిస్తున్నారని, ఆర్థికమంత్రిని కలుసుకొంటున్నారని ఆయన చెప్పారు.

ఆంధ్రలోని 20 జిల్లాలు దుర్భిక్షానికి గురైనవని, ఇదొక విపత్తి అని ఆంధ్రను ఏమాత్రం ఎదురు కాదని ఆయన పేర్కొన్నారు. కేంద్రం పరిశీలిస్తున్న రాష్ట్రాలకు కూడా సహాయం అందాలని ఆయన కోరారు.

చేపలు పట్టే రేవుగా విశాఖ

4వ ప్రణాళికలో పథకం : కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 30 — సముద్రం పోటెత్తిపోయి చేపలు పట్టేటందుకు అనువైన రేవులుగా తీర్చిదిద్దేటందుకు పరిశీలింపబడుతున్న 11 రేవు పట్టణాలలోకు విశాఖపట్నం కూడా వున్నది.

నాల్గవ ప్రణాళికా కాలంలోగా రేవులు పట్టి, సంబంధ తీరాల నిర్మాణం చేపట్టబడింది అని, నేడు ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ అన్నా సాహెబ్ షిండే ప్రకటించారు. ఈ పథకానికి 15 కోట్ల రూపాయలు వ్యయం కాగలదని మంత్రి ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు. సరోజినీ నాయుడు మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఆంధ్రకు మరో రేవుపట్టణాలకు వ్యయం చేయబడుతుందని ఏరు ఆంధ్రలో దుర్భిక్ష స్థితిని పరిశీలించి కేంద్ర బృందం ఎంత త్వరగా అంటే అంత సహాయం చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు ఇట్టి పరిశీలక బృందం పరిశీలనానంతరం 3 కోట్ల రూపాయలు బహుమానం ఇవ్వబడినట్లు కోట్ల గ్రాంటుగాను ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం స్వయాన్ని ఇట్టి ఇంత కొంత బహుమతి అందజేయబడవచ్చు.

ఆంధ్రలో బహుమతులు లభ్యమైనాయి అని సమాధానంలోనూ ఆంధ్రలో నిత్యం పట్టడం కూడా అత్యవసరమైనదని సూచించారు. ఈ పరిస్థితులను ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ "పంట ఉత్పత్తిలో తగ్గుదల వుంటుంది అనిగాని అని ఉంటుంది వుంటుందో అని గాని అప్పుడే చెప్పడం కష్టం అని శ్రీ షిండే అన్నారు.

"అయితే ప్రభుత్వం పరిస్థితులను గమనించడం [illegible] ఆయన ప్రస్తుతం అత్యవసరమైన [illegible] ఆంధ్రకు పంపడం [illegible] శ్రీ షిండే అన్నారు.

గ్వాటెమాలాలో ముట్టడి స్థితి

గ్వాటెమాలానగరం, ఆగస్టు 30 : అమెరికా రాయబారి [illegible] హత్యను పురస్కరించుకుని [illegible] నగరం నిర్బంధానికిగురై దాదాపు పదిమంది [illegible] తొలగించారు. [illegible] "ముట్టడి పరిస్థితి" [illegible] ఇది 30 రోజుల పాటు [illegible] తలుచుకుంది.

భారత ప్రభుత్వము

ట్రాక్టర్ ట్రైనింగ్ & టెస్టింగ్ స్టేషన్

బుద్ని పోస్టు (P. O. Budni R. S) (భోపాల్) మధ్యప్రదేశ్.

—:o:—

వ్యవసాయ పరికరముల ఉపయోగములు, వాటిని ఉపయోగించుట, మెయింటెనెన్సు కోర్సులో ప్రవేశము.

1969 జనవరి 2వతేది నుంచి ప్రారంభమగు 5 నెలల కాలపరిమితిగల ఫారమ్ మెషినరి యుటిలైజేషన్ ట్రైనింగ్ కోర్సుకు దరఖాస్తులు 31—10—1968 వరకు కోరబడుతున్నవి.

1. ట్రాక్టర్ ట్రైనింగ్ & టెస్టింగ్ స్టేషన్, బుద్ని ఆర్.ఎస్. (భోపాల్) మధ్యప్రదేశ్
2. ట్రాక్టర్ ట్రైనింగ్ సెంటర్, హిస్సార్ (హర్యానా)

అర్హతలు:—మెట్రిక్యులేషన్ లేక సమాన అర్హత. వ్యవసాయము లేక తత్సంబంధిత వృత్తితో ఉండవలెను. తగినంత భూమి, ట్రాక్టర్లు, ఫారమ్ మెషినరి లేక వ్యవసాయము, మెకానికల్, ఆటోమొబైల్ లేక అగ్రికల్చరల్ ఇంజనీరింగ్‌లలో తగినంత సాంకేతిక పరిజ్ఞానము ఉన్నవారికి ప్రాముఖ్యత చూపబడును. తక్కువ విద్యార్హతలు గలిగి యుంటూ, పర్యవసాన రైతులకు, లేక యంత్ర పద్ధతులలో వ్యవసాయము చేయుటలో తగినంత పరిజ్ఞానము కలిగియున్నవారిని కూడ పరిశీలనకు తీసుకొనెదరు.

వయసు:—18—40 సంవత్సరాలు. దరఖాస్తులు, ప్రాస్పెక్టసులు కావలసినవారు రు. 1/—(One Rupee only) ను మనిఆర్డరుద్వారా సైట్ ట్రైనింగ్ సెంటర్ డైరక్టర్లకు పంపి పొందవచ్చును. ఈ మనిఆర్డరు, వారికి 30—9—68 లోగా చేరవలెను. మనిఆర్డరు పంపేవారు తమ అడ్రసుయిస్తున్నంగా పేరి అక్షరములలో మనిఆర్డరు కూపను పైన పైపున వ్రాయవలెను.

ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషు, హిందీ భాషలలో జరుపబడును. దరఖాస్తు పారమునకు పంపే అభ్యర్థనలో పాటు స్వంత అడ్రసు వ్రాసి స్టాంపులు అంటించని, 23 సెం.మీ × 10 సెంమీ కవరును తప్పక జతపర్చి పంపవలెను.

సక్రమముగా పూర్తి చేసిన దరఖాస్తులను, అభ్యర్థులు తాము శిక్షణ పొందదలచిన కేంద్రమునకు పంపవలెను.

శిక్షణకు ఎట్టి రుసుము వుండదు. ఉచిత నివాస వసతి చూపబడును. అర్హత గల అభ్యర్థులకు నెలకు రు 70 వంతున స్టయిపండు యివ్వబడును. ఈ విషయములో యితరంగా ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

davp 536(73)/68



రైతుసోదరులారా!

అన్ని పైరులకు చీడలు లేకుండుటకు. ఆత్యధిక పంటలకు ఎల్లప్పుడు.

పారామార్ 50% ఇ.సి.నే వాడండి.

(ఇథైల్ పరాథియాన్)

ISI మార్కు గ్యారంటీగల ఈ పారామార్ 50% ద్రావకము అన్ని పైరులపైనను పలురకముల చీడలకు బాగుగా పనిచేయును.

పారామార్‌కు సాటియైన మా యీ క్రింది మంచిరకములైన ఇతర మందులపైననే ఆధార పడండి.

హెక్సాథియాన్. 20% ఇ.సి.
మాలామార్. 50% ఇ.సి.
హెక్సాడ్రిన్. 20% ఇ.సి.

హెక్సాథేన్. 65% వె.ప.
(డైనెట్)-
కూప్రమార్. 50% వె.ప

భారత్ పల్వరైజింగ్ మిల్సు (ప్రైవేట్) లిమిటెడ్.

బొంబాయి-25. మద్రాసు-19.

మీ అవసరములకు : మా ఆఫీసు, ట్రంకు రోడ్డు, గుంటూరు-4 ను సంప్రదించండి.

ELEGANT

ఈ పాలసీ నీ కోసమే!

మీకు చింతా లేకుండా రిటైరు అయి హాయిగా కాలక్షేపం చేయడానికి, రిటైరు అయి ఏదోవిధంగా కాలం నెట్టుకొనడానికి మధ్యనగల తేడా అల్లా ఒక ఎండోమెంట్ ఎస్యూరెన్స్ పాలసీయే.

ఉదాహరణ : మీరు 25వ ఏట ఈ పాలసీ తీసుకుంటే అ తర్వాత 30 సంవత్సరాలకు—అంటే రిటైరు కాబోయే తరుణంలో రు. 5,000 (అదనంగా బోనస్ కూడా) మీకు సమకూరగలవు. ఇంతకీ మీరు చెల్లించవలసినది నెలకు 15 రూపాయలు మాత్రమే!

అంతేకాదు, సమయానికి మీరు లేకపోవడమే సంభవిస్తే మీ మీద ఆధారపడినవారు, మీ జీవితభీమాపై ఆధార పడవచ్చు. కాగా జీవిత భీమా సమకూర్చే ఈ అవకాశాన్ని వినియోగించుకోండి.

నేడే జీవిత భీమా పథకమును కలుసుకోండి. లభడు మీ హితార్థి. మీకు సాయంచేయడానికే శిక్షణ పొందినవాడు.

జీవిత భీమాకు ప్రతిగా మరొకటి లేదు

EPAUC-52-73

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్ సం. భాద్రపద శు. అష్టమి 1968 సం. ఆగస్టు 31, శనివారం. శనిఉష్ట్రమి: ప 3.57 అనూరాధ: ప.9.13, వర్జ్యం: ప. 2.28 మొదలు 3.58 వరకు.

1968 సం. సెప్టెంబరు 1, ఆదివారం ఆది: సమయం: ప. 1.42, జ్యేష్ఠ: ఉ: 7.45, వర్జ్యం ప. 3.16 మొదలు 4.46 వరకు. రా. 4.46 మొదలు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
చిరవరి యప్రియము తన మనంబునకుఁదా
నొరులకు నది సేయకునికి
సిరాయణము సిరవు ధర్మవధముల కెల్లన్.
మహాభారతము.

శ్రీ శోభకృత్ సం. భాద్రపద శు. అష్టమి శనివారం

నాలుగు రాష్ట్రాలలో అనావృష్టి

—oo—

ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర, మద్రాసు రాష్ట్రాలలో కొన్ని కొన్ని ప్రాంతాలలో అనావృష్టి పరిస్థితి కొనసాగుతున్నది. అసలు ఈ రాష్ట్రాలలో సకాలంలో వర్షాలు పడక, తరుణంలో నాట్లు వేసే అవకాశం ఏర్పడక, పంటలు దెబ్బతినిపోగలపరిస్థితి ఏర్పడింది. ఈ రాష్ట్రాలలో కూడా ఆంధ్రప్రదేశ్ లో ఈ అనావృష్టి, ఈ దుర్భిక్షం అధిక ప్రాంతాలలో వ్యాపించి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో దాదాపు 151 తాలూకాలలో ఈ పరిస్థితి చెల్లుతూ ఉన్నట్లు అధికార స్థానాలలో ఉన్నవారు చెబుతున్నారు. ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు చెబుతున్న దాన్నిబట్టి ఈ సంవత్సరం వరి ధాన్యం 10_12 లక్షల టన్నులకు మించి పండకపోవచ్చునని తెలుస్తున్నది. అంటే మామూలుగా పండే పంటలో సగానికి సగం కూడా ఈ సంవత్సరం రాలకపోవచ్చున్న మాట.

అందుచేతనే ఆంధ్రప్రదేశ్ ప్రజలు, నాయకులు, అధికార్లు కూడా ఈస్థితిని గురించి ఆందోళన చెందుతున్నారు. పార్లమెంటులో కూడా ఈ దుర్భిక్ష స్థితిని గురించిన ప్రస్తావన తెచ్చారు. ఈ ప్రస్తావన సందర్భంలో జరిగిన చర్చలో ఒక్క ఆంధ్రప్రదేశ్ పరిస్థితులేగాక, తక్కిన అనావృష్టి ఖండంగాను, అఖండంగానున్నట్లు ప్రాంతాల విషయం కూడా చర్చకు వచ్చింది. అయితే ఈ చర్చకు సమాధానం ఇస్తూ కేంద్ర ఆహార వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ సింజే పార్లమెంటులో సమాధానాన్ని బట్టి చూస్తే ఈ వ్యవహారంలో ఆందోళనకు కారణం లేదని అంతా అర్థం చేసుకోవలసి వస్తుంది. కాని ఈ అనావృష్టి మూలంగా ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే ఇప్పటికి వాటిల్లిన నష్టం అంచనా రు. 362 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ వర్షాలు కొద్ది రోజుల్లో పడకపోతే ఈ నష్టం రు. 42వ కోట్లు దాకా పెరగవచ్చునని అంటున్నారు. మరి ఇది తక్కువ నష్టమా? ఇప్పటికి పరసగా మూడు సంవత్సరాల నుంచి ఆంధ్రప్రదేశ్ లో అనావృష్టి బాధ చెల్లుబడి అవుతున్నది మరి ఈ కష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కదానే తట్టుకోవటం అంటే, అది సాధ్యం అయే పనా?

ఇలు వంటి ప్రశ్నలను కేంద్రం పట్టించుకోవడం లేదని, ఆలోచించడం లేదని ఎవ్వరూ అనరు కాని మాటి మాటికి కేంద్రం బృందాలను పంపి, అవసరాలను మదింపు చేయిస్తూ మనే పద్ధతి ఏమిటో అర్థం కాకుండా ఉంది. ఇన్ని బృందాలు వచ్చి ఏమి చేస్తాయి? పంతేగాక కేంద్రం ఇస్తున్న సహాయం కూడా ఇప్పట పరిస్థితికి చాలినదిగా ఉండటం లేదు. తరువాతి పథకం విషయంలో ఇంతకాలం జాప్యం చెయ్యడం కూడా ఒక విధంగా ఉదాసీనతకే కారణంగా చెప వచ్చు దేశంలో దుర్భిక్ష ప్రాంతాలు ఉన్నప్పుడు. వాని అభివృద్ధిని గురించి, ఒక్క రాష్ట్ర ప్రభుత్వాలేగాక, ప్రణాళికా సంఘము కేంద్ర ప్రభుత్వము గూడా ఆలోచించవలసి ఉంది. ఇది ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చూచుకోనే విషయంగాక అంతరాష్ట్ర స్థాయిని, అనగా ఒక విధంగా జాతీయ స్థాయిని కొనసాగవలసి ఉన్నదని. అందువల్ల దేశంలో ఈదుర్భిక్ష ప్రాంతాల స్థితిగతులను మదింపు చేయించి, ఆ ప్రాంతాలఅభివృద్ధి,దుర్భిక్ష నివారణకు అవసరమైన కార్యక్రమాలను ఆయా రాష్ట్రాలతో కలసి,ప్రణాళికా సంఘమూ కేంద్ర ప్రభుత్వము ఆలోచించవలసి ఉంది.

శ్రీ సుబ్రహ్మణ్యం ఆహార మంత్రిగా ఉన్న రోజుల్లో ఈ దుర్భిక్ష ప్రాంతాల సంగతులను గురించి కొంత మదింపు జరిగి ఉంది. అయితే ఆ తర్వాత ఈ విషయాన్ని గురించి తిరువలిలో మైసూరు, ఆంధ్ర, మహారాష్ట్ర మద్రాసు ముఖ్యమంత్రుల సమావేశం జరిగే టంతవరకు ఆ విషయాన్ని పట్టించుకొన్నవారే అట్టే కనిపించరు. ఈ వ్యవహారం రాష్ట్రాల బడ్జెట్ లలో కేటాయింపులతో తేలేది అయితే ఫరవాలేదు. కాని ఈ పరిస్థితి అందుకు అతీతమైనది. అందుకే ఇప్పట ప్రత్యేక సహాయం, ప్రత్యేకపు కేటాయింపులు అవసరం అవుతున్నాయి.

ఇప్పుడు శ్రీ సింజే ఒక విధంగా ఈ వాదాన్ని అంగీకరించినట్లే చెప్పవలసి ఉంది. ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర, మద్రాసు ముఖ్యమంత్రులను_ తీవ్ర దుర్భిక్ష ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్టులను రూపొందించి చపలసిందని అన్నారు. ప్రణాళికల పరిమితులతో నిమిత్తం లేకుండా ఆ పథకాలకు కేంద్రం నుంచి సహాయం లభించ చెయ్యబడుతుందని శ్రీ సింజే పార్లమెంటులో చెప్పారు. ఇట్లా రాష్ట్రాలను ఆ పథకాలను గురించి కోరితే, ప్రణాళికా సంఘం ప్రతినిధులు కూర్చుని, అటువంటి పథకాలను రూపొందించి, వాని అమలుకు అవసరమైన నిధులను సమకూర్చడం అన్నది పద్ధతిగా గోపరిస్తుంది లేకపోతే ఎప్పటికి అప్పుడు కేంద్ర బృందాల పరిశీలనలు, నుదింపులు అవసరం అవుతూ ఉండవచ్చు

అంతేగాక, ఈ పథకాలను రూపొందించడంలో రెండు విషయాలు ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉన్నాయి. అవి వ్యవసాయ అభివృద్ధి, గ్రామీణ పరిశ్రమలు. ఇవి రెండూ కలిసి ఉండటం అవసరం ఉంది.

దేశోద్ధారక శతజయంతి

గుంటూరులో సభ

గుంటూరు, ఆగస్టు 30 : దేశోద్ధారక దాశీనాథుని వాసేశ్వరరావుపంతులుగారి నిలువెత్తు కంచు విగ్రహాలను హైదరాబాద్, విజయవాడ,గుంటూరులలో నెలకొల్పాలని అందుకు ఆయా స్థానిక సంస్థలు, ఆంధ్రప్రభుత్వం, ప్రజలు పూనుకోవాలని ఇక్కడి గాంధి మెమోరియల్ హాలు తీర్మానించారు. శాసనసభలోను, శాసనమండలిలోను, ప్రభుత్వ కార్యాలయములలోనుపంతులుగారిచిత్రపటము అనుపెట్టుకొనుటకు ఉత్తర్వులను భవ్యవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. పంతులుగారి పేర స్మారక నిధిని ఏర్పాటు చేయాలని, ఆయన జన్మ దినమును సెలవు లోజాగా ప్రభుత్వం ప్రకటించాలని కూడా తీర్మానించారు.

పంతులుగారి శతజయంతి ఉత్సవ సభకు గుంటూరు గాంధినిమన్ వ్యవస్థాపకులు శ్రీ టి. అమృతరావు అధ్యక్షతవహించారు.

పంతులుగారు దేశోద్ధారకులేకాదు మానవోద్ధారకులని శ్రీ అమృతరావు అన్నారు.

ప్రజా నాయకుడుగా, కవోద్ధారకుడుగా పత్రికా వ్యవస్థాపకుడుగా, సేవలపాలిటి పెన్నిధిగా అనేక విధాల పంతులుగారు సేవ చేశారన్నారు. ఆయనకు యావద్భారత జాతి ఋణపడి ఉండనికూడా అన్నారు.

పంతులుగారి స్మారక చిహ్నంగా ఒకమంచి రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పంతులుగారి శతజయంతినాటికైనా పోస్టల్ స్టాంపు విడుదలచేసి ఆయనను గౌరవించు కోవలసింది అని అన్నారు.

శ్రీ బంగ్రెడ్డి పిరయ్య పంచనమర్పణ చేశారు. బాలకు మిఠాయి పంచిపెట్టారు.

ఖమ్మంలో

ఖమ్మం, ఆగస్టు 30 : విశ్వదాత దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి శతవార్షిక జయంతి సందర్భంగామొన్న ఆదివారం స్థానిక లిఫిలెస్ గ్రంథాలయంలో రాష్ట్ర సాహిత్య అకాడెమి సభ్యులు శ్రీ హిరాలాల్ మోరియా ఎం.ఎల్.సి. అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ మోరియా 'విశ్వదాత శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్ర మాతకు అలంకార ప్రాయులైనవారనీ, శాశ్వత యశస్కరులు కనుక ఆయన జన్మ దినాలను ఇతరులేని పార్టీ అధికారులు చెప్పారు.

చెకోస్లావేకియాలో నాల్గు సంధి రాజ్యాల సైనికులు 650000 మంది ఉన్నారని చెప్పడంతో "ఆక్రమణ దళం" అని పదాన్ని ఉపయోగించడంపట్ల ప్రాగ్‌లోని సోవియెట్ సైన్యాధికారి అభ్యంతరం తెలిపారు.

ఇదిలా ఉండగా చెకోస్లావాకియాలో పరిస్థితి మామూలు స్థితికి రాగానే సోవియెట్ దాని మిత్ర రాజ్యం చేసిన ప్రకటనలు పునరుద్ధరించడంతో చెక్ ప్రభుత్వం విభేదిస్తదంటూ సోవియెట్ సైన్యాధికారులు చేస్తున్న ఆరోపణలకు ప్రధాని వోల్డిచ్ సెర్నిక్ గురికావలసి వస్తుంది.

దేశమంతటా అత్యవసర పరిస్థితులు ముఖ్యంగా నీటిసమస్యలు దెబ్బతిన్నవని కమ్యూనిస్టు అధికారులు చెప్పారు. ఇందుకు వారు రుష్యన్లను నిందించారు.

"రష్యన్లు మాదేశాన్ని రక్షిత ప్రాంతంగా ఏర్పాటు చేయాలనుకొంటున్నారు. మా ప్రభుత్వం చాలా అధ్వాన్న స్థితిలో పున్నది. పరిస్థితి అనుగుణంగా వ్యవహరించగలమని సోవియెట్ సైన్యాధికారులకు చెప్పకపోవడానికి ప్రభుత్వ నాయకులకు యింకా కొద్ది గంటల వ్యవధి మాత్రమే వున్నది" అని ఒక కమ్యూనిస్టు పత్రిక సంపాదకుడు అన్నారు.

వార్సాసంధిరాజ్యాల సేనలు గతవారంలో చెకోస్లావాకియాపై జరిపిన దండయాత్ర దరిమిలా, దేశంలో రెండు కేంద్ర సంఘాలు అవతరించాయి. నాయకులలో అధిక సంఖ్యాకులు ప్రాగ్‌లో పున్న సమయంలో రహస్యంగా జరిపిన సాధారణ పార్టీ సమావేశంలో రెండవ కేంద్ర సంఘాన్ని ఎన్నుకున్నారు.

కమ్యూనిస్టు పార్టీకి రెండు విధాల నిర్ణాయక సంఘాలు అవతరించిన చిక్కులోనుంచి బయట పడేందుకు న్యాయరీత్యా సరియైన మార్గాన్ని కనుగొనడానికి శ్రీ డ్యూబెక్ ప్రయత్నిస్తున్నారు.

శ్రీ డ్యూబెక్ నిన్న ప్రాగ్ లోని పార్టీలోని ఒక వర్గం సభ్యులతో రెబెస్టోర్ లో సుదీర్ఘమైన సంభాషణలు జరిపారు. ఆ సభ్యులు కేంద్ర సంఘం భవనం లోపల వుంటున్నారు.

చెకోస్లావాకియన్లకు, క్రెమ్లిన్ తరఫున యుక్కడ వ్యవహరించే సైన్యాధికారులు, సోవియెట్ రాయబారికి ఆమోదయోగ్యమైన పద్ధతిగా సమస్యా నాయకత్వాన్ని ఏర్పాటు చేయడానికి శ్రీ డ్యూబెక్ ప్రయత్నించవలసి వుంది.

ప్రభుత్వం, పార్టీఅధికారులు నిన్న పత్రికల సంపాదకులను, నగరంలోని ముఖ్య సిబ్బందిని పిలిచి పరిస్థితిని వివరించారు. ఇప్పటికు దోషిలో వ్యవహారాలు అదుపు పెట్టగలరని పొందుపరిచారు.

సోవియెట్, పోలిష్, తూర్పు జర్మనీ, బల్గేరియన్,హంగేరియన్ దళాలు ఈ దేశంలో 18000 టాంకులను, 1000 విమానాలను దింపారని వారు తెలిపారు.

ప్రాగ్‌లోనూ ముఖ్య నగరాలనుంచి సేనల ఉపసంహరణను త్వరితగతి చేయవలసిందిగా చెకోస్లవాక్ ప్రభుత్వ అధికారులు నిన్న సోవియెట్ సైన్యాధికారులను కోరారు. అయితే రష్యన్ సైన్యాధికారులు స్పష్టమైన జవాబు ఇవ్వలేదని పార్టీ అధికారులు చెప్పారు.

చెకోస్లావేకియాలో నాల్గు సంధి రాజ్యాల సైనికులు 650000 మంది ఉన్నారని చెప్పడంతో "ఆక్రమణ దళం" అని పదాన్ని ఉపయోగించడంపట్ల ప్రాగ్‌లోని సోవియెట్ సైన్యాధికారి అభ్యంతరం తెలిపారు.

ఇదిలా ఉండగా చెకోస్లావాకియాలో పరిస్థితి మామూలు స్థితికి రాగానే సోవియెట్ దాని మిత్ర రాజ్యం చేసిన ప్రకటనలు పునరుద్ధరించడంతో చెక్ ప్రభుత్వం విభేదిస్తదంటూ సోవియెట్ సైన్యాధికారులు చేస్తున్న ఆరోపణలకు ప్రధాని వోల్డిచ్ సెర్నిక్ గురికావలసి వస్తుంది.

దేశమంతటా అత్యవసర పరిస్థితులు. ముఖ్యంగా నీటిసమస్యలు దెబ్బతిన్నవని కమ్యూనిస్టు అధికారులు చెప్పారు. ఇందుకు వారు ర

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ శాఖ, ప్రాజెక్టు విభాగము

నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్ – టేకులపల్లి

టెండరు నోటీసు నం 10/1968-69

ఈ క్రింది పనులకు తగిన రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుంచి మరియు ప్రఖ్యాత సంస్థల నుంచి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	కాంట్రాక్టు తరహా	సుమారు పని విలువ లక్షలలో	ధరావతు	సేల్సుటాక్సు సహా టెండరు డాకుమెంటు వెల	సూర్యోదయం నుంచి పనిపూర్తి చేయవలసిన కాలపరిమితి	ఎస్.ఎస్.డి. క్రింద బిల్సులో సమకూర్చుచు కొను విలువ
			రు.	రు.	రు.		శేసమున్న విలువలో
1.	నాగార్జునసాగర్ ఎడమ మెయిన్ కాల్వ మైలు 87/00 నుంచి మైలు 88/00 వరకు త్రవ్వుట.	L.S	5.30	13,250	50/—	ఒక సంవత్సరం	7½ శాతము
2.	నాగార్జునసాగర్ ఎడమ మెయిన్ కాల్వ మైలు 88/00నుంచి మైలు 89/00 వరకు త్రవ్వుట.	L.S	8.50	21,250	50/—	ఒకటిన్నర సంవత్సరం	—డిటో—
3.	నాగార్జునసాగర్ 21వ మెయిన్ బ్రాంచి కాల్వ రీచి మై 2/1 + 420 నుంచి మై 10/4 + 610 వరకు పాడువున బెడ్ లెవల్ వరకు బోర్స్ డ్రిల్ చేయుట. బోర్సు లోతు 25 అడుగుల మొదలు 100 అడుగుల వరకు.	K2	0.48	1,200	25/—	6 నెలలు	చేసిన పని విలువలో 2½ శాతము

1. సూపరింటెండింగ్ ఇంజినీర్, నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్, టేకులపల్లి, ఖమ్మంపోస్టు, ఖమ్మంజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారు 7—10—1968 తేది మ. 3—00 గంటల వరకు టెండర్లు స్వీకరించెదరు. సదరు టెండర్లను అదేరోజు సా. 4 గంటలకుతెరచెదరు.
2. టెండరు డాక్యుమెంట్ల కొరకు, వాటిఖరీదును బ్యాంకుడ్రాఫ్టు ద్వారా జతపర్చిన దరఖాస్తులు 16—9—1968 వరకు తీసుకొనెదరు. టెండరు డాక్యుమెంట్ల వెల క్రింద బ్యాంకుడ్రాఫ్టు జతపరచక పోయినను, 16—9—1968 తర్వాత దాఖలగు దరఖాస్తులను నిరాకరించబడవచ్చును. టెండరు డాక్యుమెంట్లు 23—9—1968 తేదీన, అటు తర్వాత అన్నిపనిరోజులలోను ఆఫీసు వేళలలో సరఫరాకు లభించును. టెండరు డాక్యుమెంట్లను స్వయంగా గానిలేక తమ అనుమతి పొందిన ప్రతినిధుల ద్వారాగాని తీసుకొనవచ్చును. దరఖాస్తు దారునిచే ప్రత్యేకంగా తమ దరఖాస్తులలో కోరిన దరిమిలాగాని పోస్టుద్వారా టెండరు డాక్యుమెంట్లు పంపరు. పోస్టుద్వారా పొంద దలచిన వారు టెండరు డాక్యుమెంట్ల ఖరీదుతోపాటు అదనముగా రు. 5—00 (ఐదు రూపాయలు మాత్రము) చెల్లించవలసి యుండును. పోస్టుద్వారా టెండరు డాక్యుమెంట్లను పంపినపుడు వాటికి సంభవించు ఎట్టి నష్టమునకుగాని లేక చేరుటలో ఆలస్యమునకుగాని సూపరింటెండింగ్ ఇంజనీర్, నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్, టేకులపల్లివారు ఎంత మాత్రము బాధ్యత వహించరు. టెండర్లను ఈ డిపార్టుమెంటువారు సరఫరా చేయు నిర్ణీత ఫారములోనే సీలువేసిన కవర్లలో, పై భాగమున "టెండరు" అని తప్పక వ్రాసి దాఖలు పర్చవలెను. లేనియెడల సదరు టెండర్లు నిరాకరించెదరు.
3. టెండరు డాక్యుమెంట్లకు చెల్లించిన ఖరీదు ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వరు.
4. ఏ కారణము తెలుపకయే ఏ టెండరును కాని లేక అన్నింటిని పూర్తిగాకలేక పాక్షికముగా అంగీకరించుటకు లేక నిరాకరించుటకు సూపరింటెండింగ్ ఇంజినీరు, పి. డబ్లు. యు. డి, నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్, టేకులపల్లివారు హక్కు రిజర్వు చేసుకొనియున్నారు.
5. (5)వ కాలంలో తెలిపిన ధరావతు సొమ్మును, (6)వ కాలంలో తెలిపిన టెండరు డాకుమెంట్ల ఖరీదును (ప్రభుత్వ ఖజానాలో చేసియుండ్రైనను పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, పిరియాలగూడా, నల్గొండజిల్లా (ఆంధ్రప్రదేశ్)వారి ఖాతాకు జమచేసి సదరు చెలానులను జతపర్చి సంపవలెను. డిమాండు డ్రాఫ్టులు కూడా అంగీకరించబడును. కాని ఈ డిమాండు డ్రాఫ్టులుపే అండ్ అకౌంట్సు ఆఫీసర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు మిరియాలగూడా వారిసరఫ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేకస్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద డ్రాచేసి యుండవలెను. తెలియపర్చిన విధముగా ధరావతు సొమ్ము చెల్లించక దాఖలు చేయు టెండర్లు నిరాకరించబడును. బ్యాంకు గ్యారంటీ యిచ్చేటుగా ఉంటే, ఈ మొత్తము 10,000—00 రూపాయలకంటె పెచ్చు మొత్తమునకు ఒక షెడ్యూల్డు బ్యాంకు నుంచి నిర్ణీత విధానములో యుండవలెను. ఈ ప్రాథమిక మొత్తము రు 10000—00లను పై తెలిపిన విధముగా లోఖంగా జమచేసి యుండవలెను.
6. చీఫ్ ఇంజినీర్, ఎస్. ఎస్. కెనాల్స్, హిల్‌కాలని, విజయవుర నార్త్, నల్గొండజిల్లా (ఆంధ్రప్రదేశ్) వారివద్ద రు. 50,000—00 లనగం డిపాజిటు ముందుగా చేసి తగిన ఆధారజేయడ తీసుకొనియున్నవారు పై తెలిపిన ధరావతులో 40 శాతము మాత్రము చెల్లించవచ్చును. పైన (8)వ కాలం తెలిపిన, బిల్సులలో రద్దుపరి నిలుపుకొనుచు మొత్తము. ఎస్. ఎస్. కాంట్రాక్టులో అయితే చేసిన పని విలువలో 2½ శాతము కె 2 కాంట్రాక్టులో అయితే 1½ శాతము మాత్రము ఉండగలదు.

నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్,
టేకులపల్లి, తేది 25—8—68.

(సం.) కె. ఎల్ రాజు.
సూపరింటెండింగ్ ఇంజినీర్, పి. డబ్లు. యు. డి.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 35

Applications are invited for undermentioned posts. Age as on 1.1.68 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.4.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and benefit displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 30th September, 1968 (14th October, 1968 for applicants from abroad and for those in the Andamans & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 7 permanent. Posts at S. Nos. 5, 8 and 11 temporary but likely to be retained on permanent basis. Posts at S. Nos. 4, 12, 13, 14 and 15 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 9 and 10 temporary but likely to continue. Posts at S. Nos. 2 and 3 temporary but likely to continue on year to year basis. Post at S. No. 1 temporary and likely to continue but appointment to be made on three year contract (renewable if necessary). Posts at S. No. 6 temporary.

One post at S. No. 15 reserved for Scheduled Castes candidates. Post at S. No. 4 reserved for Scheduled Tribes candidates. Posts at S. Nos. 13 and 14 reserved for Scheduled Castes candidates failing which for Scheduled Tribes candidates. If suitable candidates from such communities are not available, all posts are to be treated as unreserved.

1. One Marketing Executive, Health Distribution Scheme, Department of Family Planning, Ministry of Health, Family Planning & Urban Development. Pay Rs. 2500—125/2—2750. Age 45 years and below. Qualifications essential (i) Degree of a recognised university or equivalent qualification. (ii) About fifteen years' experience, in a responsible managerial capacity, in the organisation of sales and marketing in the public or private sector. (iii) Administrative experience.

2. One Reader in Modern History, Indian Cooperation Mission, Nepal, Ministry of External Affairs. Pay Rs. 700—40—1100 Plus special allowances as admissible in Nepal. Age 45 years and below. Qualifications essential (i) A second class Master's degree of a recognised university with specialisation in Modern History. (ii) About ten years' teaching experience of which at least three years should be in post-graduate classes.

3. One Curator, Indian Cooperation Mission, Nepal, Ministry of External Affairs. Pay Rs. 700—40—1100—50/2—1150 plus special allowances as admissible in Nepal. Age preferably 50 years and below. Qualifications essential (i) Master's degree in Sanskrit or equivalent. (ii) About ten years' experience of cataloguing work in a manuscripts library. (iii) Experience of editing and publishing Sanskrit texts.

4. One Assistant Registrar, Income-Tax Appellate Tribunal, Ministry of Law (Department of Legal Affairs). Pay Rs. 400—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 40 years and below. Qualifications essential (i) Degree in Law of a recognised university or equivalent. (ii) About three years' administrative experience in a responsible capacity in a Government or semi-Government organisation or commercial concern of repute.

5. One Research Associate (Cultural Anthropology Division), Anthropological Survey of India, Ministry of Education. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential: Master's degree in Anthropology of a recognised university or equivalent with specialization in Cultural Anthropology.

6. Two Female Assistant Education Officers, Municipal Corporation of Delhi, Delhi. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 40 years and below (Relaxable for Government servants and employees of the Delhi Municipal Corporation). Qualifications essential (i) Master's degree of a recognised university or equivalent. (ii) A degree or post-graduate diploma in teaching of a recognised university or equivalent. (iii) About three years' experience as Principal of Higher Secondary School or an Intermediate College; *Or* About five years' experience in educational administration including at least two years' teaching experience in a Higher Secondary School/Intermediate College as a post-graduate teacher.

7. One Lecturer Translator, Jawaharlal Institute of Post-Graduate Medical Education & Research, Pondicherry, Directorate General of Health Services. Pay Rs. 325—15—475—EB—20—575. Age 25 years and below. Qualifications essential (i) A degree preferably in Biological Sciences of a recognised university or equivalent. (ii) Sound knowledge of English and French.

8. One Principal-cum-Joint Director of Agriculture (Research), Himachal Agricultural College, Solan, Government of Himachal Pradesh. Pay Rs. 950—30—1200. Age 45 years and below. Qualifications essential (i) Master's degree in Agriculture or Associate I.A.R.I. with specialisation in any branch of Agriculture preferably in Horticulture. (ii) About ten years' experience of agricultural research and/or teaching including five years' administrative experience in a responsible capacity.

9. One Adviser in Tuberculosis, Supertime Grade II of Central Health Service Class I, Ministry of Health, Family Planning & Urban Development. Pay Rs. 1300—60—1600—100—1800 plus non-practising allowance @ Rs. 400 per month. Age 50 years and below. Qualifications essential (i) A recognised medical qualification included in the First or Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of educational qualifications included in Part II of the Third Schedule should fulfil the conditions stipulated in Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate qualifications in medicine with tuberculosis as a special subject e.g., M.D., M.R.C.P., F.R.C.S., M.S., T.D.D., D.T.D., D.T.C.D., or equivalent. (iii) Twelve years' standing in the profession. (iv) Extensive practical and administrative experience in the field of medical relief or medical research, medical education or public health organisation.

10. One E.N.T. Surgeon in the Specialists' Grade of Central Health Service Class I, Ministry of Health, Family Planning & Urban Development. Pay Rs. 600—40—1000—EB—50—1300 plus non-practising allowance @ 50% of pay subject to the maximum of Rs. 600 p.m. Age 45 years and below. Qualifications essential (i) Same as (i) in item 9 above. (ii) Post-graduate qualifications in E.N.T. i.e., M.S., F.R.C.S. (with Otolaryngology), D.L.O., D.O.R.L., or equivalent. (iii) At least three years' (for post-graduate degree holders) and five years' (for post-graduate diploma holders) work in a responsible position connected with the speciality.

11. One Senior Scientific Officer, Grade I, Division of Radio Meteorology, Institute of Tropical Meteorology, Poona, Ministry of Tourism & Civil Aviation. Pay Rs. 700—50—1250. Age 40 years and below. Qualifications essential (i) Doctorate or Master's degree in Meteorology, Physics, Mathematics, Applied Physics, Geophysics or Physical Chemistry. Candidates with Mathematics or Physical Chemistry in M.A./M.Sc. should have passed the B.A./B.Sc. examination with Physics as one of the subjects of study. (ii) About four years' research experience in Radio-Meteorology as evidenced by published papers.

12. One Librarian Grade I, National Defence Academy, Kharakvasla, Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—800. Age 40 years and below. Not relaxable for Government servants. Qualifications essential (i) Degree of a recognised university. (ii) Degree or diploma in Library Science of a recognised university/institution. (iii) About five years' experience in responsible capacity in a library of standing.

13. One Research Assistant (Home Science), Commission for Scientific & Technical Terminology, Ministry of Education. Pay Rs. 325—15—475—EB—20—575. Age 35 years and below. Qualifications essential (i) Bachelor's degree in Home Science of a recognised university or equivalent with sound knowledge of Hindi and English, evidence of which should be furnished with the application. (ii) Experience of terminological, lexicographical and literary journalistic work involving use of Hindi.

14. Two Research Assistants (Botany), Commission for Scientific & Technical Terminology, Ministry of Education. Pay Rs. 325—15—475—EB—20—575. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Botany or equivalent with sound knowledge of Hindi and English, evidence of which should be furnished with application. (ii) Same as (ii) in item 13 above.

15. Three Sub-Editors, Legislative Department, Ministry of Law. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential (i) Degree in Law of a recognised university or equivalent. (ii) Must have (a) practised in a High Court in India for a continuous period of not less than three years, *or* (b) held a post in the Law Department of a State Government on the Legislative side for a period of not less than three years, *or* (c) been a translator in the Ministry of Law of the Central Government on the Legislative side for a period of five years, *or* (d) held the post of a lecturer in Law in a recognised university for a period of not less than three years, *or* (e) experience for a period of not less than three years in the editorial department connected with Law Reports published in India or abroad. (iii) Should have higher proficiency in Hindi and be able to translate and edit Supreme Court/High Court judgments in Hindi.

CORRIGENDUM

One Reader in Applied Mathematics, Indian Cooperation Mission, Nepal, Ministry of External Affairs. Reference item 2 of Commission's Advertisement No. 29 published on 20-7-68. It is notified for general information that recruitment to the post has since been cancelled. Application fee paid by the candidates who applied in response to the Advertisement will be refunded in due course.

davp 560(22)/68

మంగాయమ్మయింట్లో చెట్టు వద్దనిచ్చెనస్వాధీనం

స్కూలు హెడ్మాస్టరు మధ్యవర్తి రిపోర్టు: బెండపూడి కేసులో 9వ రోజు విచారణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రాజమండ్రి, ఆగస్టు 30 : బెండపూడి సర్పంచ్ అప్పారావు హత్యకేసు విచారణ సందర్భంగా నిన్న తొమ్మిదవరోజు విచారణ జరిగింది.

31వ సాక్షి సిహెచ్. సుబ్బారావు యిలా చెప్పాడు : కృష్ణాబాలాజీ సినీమాహాలులో మేనేజరు 5 సంవత్సరాలు. 4 నెలలక్రింద ఒక రాత్రి సి. ఐ. డి. సబ్‌ఇన్‌స్పెక్టరు రాజు గారు నా వద్దకు వచ్చారు. ఏప్రిల్ 25 వ తేదీ. కరణంగారికోసం సినీమావద్దకు వచ్చారు. వారిని కలిశారు. కరణంగారి నన్ను పాతపూరు పేటలోకి తీసుకెళ్ళారు. అక్కడ ఒక పాక వసారా ఆరుగుమీద ఎడుకున్నతనిని పట్టుకున్నారు. అతనిది కాకినాడ. పేరు లక్ష్మణరావు అని అరిచి చెప్పాడు. అతనిని స్వాధీనంలోకి తీసుకున్నామని పోలీసు స్టేషనుకు రమ్మన్నారు. అప్పుడు అతని తలక్రింద నుంచి పుస్తకం. చేతిలో గడియారమున్నది. స్టీలు నాది. అరెస్టు చేసిన తర్వాత ప్రశ్నించారు. పెద్ద స్టేటుమెంటు రికార్డు చేశారు. నేను సాక్షి సంతకం చేశాను. నల్లడయలు రిస్టువాచీ కాకినాడలో నేను పనిచేసిన యింటి యజమాని పార్టు రైల్వేస్టేషన్ రైల్వేక్లర్కు అప్పారావుగారికి యిచ్చివేసి, ఆయన గడియారం తీసుకుని అదనంగా రు. 50—లు పుచ్చుకున్నాను అనీ, తానప్పుడు పెట్టుకున్నవాచీ ఆయనవద్ద తీసుకున్నదనీ ఆ స్టేటుమెంటులో చెప్పినట్లు యీ సాక్షి చెల్లడించాడు. బంగారు పచ్చరాయి వుంగరం రు. 116 లకు చుట్టలమ్ముకునే తాతబ్బాయికి అమ్మినాను అనికూడా ఆ స్టేటుమెంటులో చెప్పాడు. తన సాక్షి సంతకంవున్న స్టేటుమెంటు చదివి యీ సాక్షి గుర్తించాడు. లక్ష్మణరావు ఆ స్టేటుమెంటులో కాకినాడవస్తే, వాచీ వుంగరం ఎవరికమ్మానో చూపిస్తాను అని కూడా చెప్పడన్నాడు. 5 వ ముద్దాయిని వేలుపెట్టి చూపి, సాక్షి గుర్తించాడు. అతను యీ స్టేటుమెంటు స్వయంగా చేశాడు. మేముగాని, పోలీసు సి. ఐ. డి. సబ్‌ఇన్‌స్పెక్టరుగాని ఎట్టి ఆశ చూపకుండా బలవంతం చేయకుండా స్వేచ్ఛగా తానుగా చెప్పాడన్నాడు. వాచీ, ఉరికొన్ని వస్తువులూ అతడినుంచి సి. ఐ. డి. స్వాధీనం చేసుకున్నారు. అది వేరే మధ్యవర్తి రిపోర్టు వ్రాశాము.

3, 5 ముద్దాయిల వకీలు ప్రశ్నలకు ఈ దిగువవిధంగా చెప్పాడు : పాత పూరు రైల్వే స్టేషనుకు తూర్పుగా వుంది. మా సినీమా రైలుస్టేషనుకు ఎదురుగా వుంది. కరణం గారు సినీమాలో వున్నారు. సి. ఐ. డి. వారి కోసం వచ్చారు. కరణమును చెపుదున్నది. నా తండ్రిగారు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరుగా రిటైరయి చనిపోయారు. సి. ఐ. డి. యిన స్పెక్టరు ఆచారిగారు పశ్చిమగోదావరిలో సబ్ ఇన్‌స్పెక్టరుగా పనిచేశారు. మా తండ్రి గారు తూర్పుగోదావరిలో పనిచేశారు. ఇద్దరూ ఒక జిల్లాలో కలసి పనిచేయలేదు. మా సినీమా పోలుకు వెనుకప్రక్కనే పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరుగారి నివాసము. నాకు పెళ్ళింగు తెలుసు. నేను ఎప్పుడూ జాబ్‌వర్కు చేయను. పాతపూరు మలుపులో బ్రేడ్ కానిస్టేబుల్ వున్నాడు. ముద్దాయి కన్పించిన పాక అక్కడ కొక వందగజాలుంటుంది. సబ్‌ఇన్‌స్పెక్టరుగారడిగిన ప్రశ్నలకు ముద్దాయి యిచ్చిన సమాధానమే స్టేటుమెంటుగా వ్రాయబడింది. ఎదురింటి అరుగు మీద కూర్చుని స్టేటుమెంటు మధ్యవర్తి రిపోర్టు వ్రాశాము. ఆ యింటికి ఎలెక్ట్రిసిటీ వున్నది. కార్బన్ కాపీలుంచియే వ్రాశాము. స్టేటుమెంటు ముందుగా చిత్తువ్రాసి, తర్వాత సాఫీగా వ్రాయటం జరగలేదు. ఒక్కసారే వ్రాయటం జరిగింది. టవున్ సబ్‌ఇన్‌స్పెక్టరు క్వార్టర్సులో వ్రాయలేదు. గాంధీనగర్ పేటలో కడుతూవున్న యిళ్లవద్ద ముద్దాయిని పట్టుకొని తీసుకురాలేదు. ముద్దాయిని తాడేపల్లిగూడెములో అరెస్టు చేయలేదు. ఇదంతా తర్వాత కల్పన అంటే కాదు. తాడేపల్లిగూడెములో అరెస్టు చేయడం నేను చూశాను.

32వ సాక్షి మునిమడి సత్యనారాయణ (వాకపాడు గ్రామ మునసబు) ఇలా చెప్పాడు : 25 సం. నుంచి మునసబుగా పనిచేస్తున్నాను. ఏప్రిల్ నెల 26వ తేదీ సి.ఐ.డి. సబ్‌ఇన్‌స్పెక్టరు ముగ్గురుజవాన్లతో నన్ను పిలుచుకుపమ్మన్నారు. ఇంటో మధ్యవర్తి కావాలన్నారు. కబురంపాను. జ్యోతుల నరసింహారావు వచ్చారు. వారితోపాటు కాకెర్ల బ్యాంకుసేట వెళ్ళాము. వీకోటు అప్పారావు వద్ద గడియారం లక్ష్మణరావుని చూపించాడు. పెట్టె బోర్డులో నేను ముద్దాయిని చేతితో తట్టి గుర్తించాడు. పోలీసువారితో రాయలో ఉండమని ఉన్నాడు. అప్పారావు చేతిలో ఆ గడియారమున్నది. ఇదేనని గడియారం నిర్ణయించాడు. పోలీసువారు గడియారం స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తి రిపోర్టు నేను వ్రాశాను. ఇదే నేను వ్రాసినది. ఇది ఉదయం జరిగింది. అప్పారావు బయలుదేరి ఇదుగు వాకపాడా నాకున్నుడు చూపారు. అతనిని వారి నిర్ణయించాను. వారి పేరు పిలవాలు మధ్యవర్తి రిపోర్టులో వ్రాశాను. తర్వాతముద్దాయిని తెసుకుని సంధ్య దురాణంవద్ద చుట్టలమ్మే అతని సమక్షం తాతబ్బాయి కొట్టుకు తీసుకెళ్ళారు. ఉంగరం తాతబ్బాయికి అమ్మినట్లు అతడిని చూపించాడు. రు. 116 లకు అమ్మినట్లు చెప్పాడు. ఉంగరం తాతబ్బాయి చూపించాడు. ఇదే ఉంగరం. తూకం వేయించి మధ్యవర్తి రిపోర్టులో వ్రాశాను. జ్యోతుల నరసింహమూర్తి నేనూ సంతకములు చేశాము.

5వ ముద్దాయి వకీలు ప్రశ్నలకు ఈ దిగువ విధంగా సమాధానం చెప్పాడు: ఆ రోజు తాతబ్బాయే కోట్టుపీద ఉన్నాడు. అతని అన్న లేదు. ఉదయం 9.30 గం. ంపు తుంది. మధ్యవర్తి రిపోర్టు అయేవరకూ ఉన్నాము. తూకం ప్రక్క కొట్టులో పోలీసు వాళ్లే వేయించి చెప్పారు. వీకోటు అప్పారావు ఇంటివద్దనుంచి తాతబ్బాయి కొట్టుకు వెళ్ళాలని వారు చెప్పలేదు. తీసుకెళ్ళారు. కన్యకాపరమేశ్వరి ఆలయం మెయిన్ రోడ్డుకు దగ్గరమా ఇంటికీ దగ్గరే. కన్యకా పరమేశ్వరి గుడివద్ద ఈ మధ్యవర్తి రిపోర్టులు వ్రాసి నట్లు వచ్చిన ప్రశ్న తిరస్కరించి, ఎక్కడికక్కడనే వ్రాశాను. బాదం పాదురంగారావు బంగారం కొట్టు ఎక్కడుందో నాకు సూర్తు తెలియదు. ఏప్రిల్ 26 నేను వెళ్లేటప్పటికి వీకోటు అప్పారావు చేతిలో ఈ గడియారం ఉన్నది. అప్పారావు దగ్గరనుంచే నిజం చేశారని చెప్పుతున్నాను. ఆ రోజున ఇన రికవరీ చేసిన దబద్దము అని ప్రశ్నిస్తే, ఆ రోజు రికవరీ చేయబడ్డాయి అని సాక్షి నొక్కి చెప్పాడు.

33 వ సాక్షి డి. ధర్మరాజు తన సాక్ష్యంలో యిలా సేర్కొన్నాడు:— నాది బెందపూడి. నమితి స్కూలు హెడ్మాస్టరును 3 ఏళ్ల నుంచి. మంగయ్యమ్మగారిల్లు తెలుసు. సి. ఐ. డి. పోలీసువారు మంగయ్యమ్మగారింట్లో నిన్నెన ఒకటి స్వాధీనం చేసుకున్నారు. నేను సత్యనారాయణ అనే కొత్త స్కూలు హెడ్మాస్టరూ ఆ ప్రదేశాన్నామ. 26—4—68 న ముత్యాలరాజుగారింటికి వెళ్ళాం. సి. ఐ. డి. పోలీసువారూ మేమూ బసవరాజు అనే మనిషి వున్నాము. బసవరాజు 4వ ముద్దాయిని గుర్తించాడు. మాతోబాటు వచ్చాడు. ఉదయం 6—30 కు. 4 వ ముద్దాయి మామిడిచెట్టుముందు యిల్లు దాటగానే తూర్పునైపు మామిడిచెట్టున్నది. నిన్నెన నిలబెట్టున్నది. అక్కడ సిమెంటు చప్టా యున్నది. నిన్నెన కోర్టులో గుర్తించాడు. నిన్నెనకు 9 మెట్లున్నట్లు మధ్యవర్తి రిపోర్టులో వ్రాశాను. ప్రెసిడెంటుగారు చనిపోయిన తర్వాత శనివారం ఉదయం శవాన్ని చూచాను. రెండు సిమెంటు బెంచీలకు మధ్య నున్నది. పక్కకు తూర్పున మామిడిచెట్టు వున్నది. ఆరోజునే గ్రామపంచాయితీ వద్ద బట్టలు, వుంగరం, వాచీ వగైరా చూపించారు. కోర్టులో వాటిని సాక్షి గుర్తించాడు. నాకూ సత్యం మాస్టరుగార్కీ చూపించారు. మనిషియిన అప్పారావుగారింటివద్దనుంచి వారిబట్టలు కొన్ని తెచ్చిచూపారు. అప్పారావుగారి దర్జీ, చాకలి చేర బట్టలు గుర్తు చేయించారు. వారితల్లి బుల్లెమ్మాయిగారూ, చాటాది బుల్లెమ్మాయి వగైరాలు గుర్తించారు. మధ్యవర్తి రిపోర్టు నేను వ్రాశాను. సత్యనారాయణగారు సంతకం పెట్టారు. వుంగరం, వాచీ బుల్లెమ్మగారిచేత వంటమనిషి బుల్లెమ్మాయి గారిచేత గుర్తింపజేయించారు.

క్రాస్ : శ్రీ శర్మ—ఆ రోజు ఉద్యోగానికి సెలవు పెట్టారా ? లేదు. స్కూలు ఉన్నది. మధ్యాహ్నం బడి లేదు. ప్రొద్దున వెళ్ళాను. ఏప్రిల్ 1 నుంచి ఒంటిపూట స్కూలు పని. మేము గుర్తింపుల ఏర్పాటు చేసి బయటకు వెళ్ళాం. అయిన తర్వాత వచ్చాడు సి.ఐ.డి. ఇన్‌స్పెక్టరుగారు.మధ్యవర్తి రిపోర్టు ఇలా వ్రాయాలని పోలీసువారు చెప్పారా అంటే ఎట్లా వ్రాయాలో మార్గం చెప్పారు. ఇదికాకమరి రెండుంగరాలు అక్కడ పెట్టారు. నలుపు తెలుపు రాళ్ళున్నవి ఆ రెండూనూ. ఇంకో మాస్టరు ఇంటినుంచి రెండు లాల్టీలు, 2 పంచెలూ, 2తువ్వాళ్లు తెప్పించాము.బట్టలు నటుకు వేరే పెట్టాము. ఈ బట్టలకు మురికి మట్టి ఉండటంవల్ల వెంటనే గుర్తించబడినవి. ఎవరివి వారికి ఇచ్చేశాము. పూర్వం బి.డి.ఒ. ఆఫీసున్నచోటనుంచి సి.ఐ.డి. వారితో కలసి 4 ముద్దాయి మేమూ వెళ్ళాం. ఆ ఇంటిని మామ్మ సత్రము అంటారు. మా స్కూలు మామ్మ సత్రమువద్ద. 20 రోజులుగా 4వ ముద్దాయిని మామ్మ సత్రంలో పెట్టి ఉంచారు గాదా అంటే లేదు అన్నారు. రాయవరపు అప్పారావు ముసలమ్మగారితోబాటు ఉంగరమూ, వాచీ ఆ రోజున గుర్తించాడు. గుర్తించారన్న ముగ్గురు ఆ రోజు రాజమండ్రిలో ఆ బెట్టుకు ఉన్నారు. గుర్తింపు రిపోర్టు అబద్ధం వ్రాశారు అని ప్రశ్నిస్తే ఉన్నదన్నారు. కోర్టులో చూపబడ్డ రెండు కొత్త లాల్టీలూ గుర్తింపులో పెట్టబడలేదు. ఇవి అప్పారావు గారింటివద్ద చూచియున్నాను.

ఈ స్థితిలో ఈ కొత్త బట్టలను గురించిన మధ్యవర్తి రిపోర్టు గుర్తింప జేయించి ప్రత్యేక పట్టికు ప్రాసిక్యూటరు మార్కు చేయించారు.

క్రీడారంగం:

ఎం. సి. సి. క్రికెట్ జట్టులో డి'ఒలీవరా మినహాయింపు

లండన్, ఆగస్టు 30 : ఈ ఏడాది శీతాకాలంలో దక్షిణాఫ్రికాలో పర్యటించే ఎం.సి.సి. క్రికెట్ జట్టులోనుంచి ఆల్ రవుండర్ బాసిల్ డి. ఒలీవరాను మినహాయించారు.

దక్షిణాఫ్రికాలో పర్యటించే జట్టులోని వారి పేర్లను మొన్న రాత్రి ప్రకటించారు.

జట్టులో నుంచి డి. ఒలీవరాను వినహాయించడం యిక్కడి క్రికెట్ అభిమానులకు దిగ్భ్రాంతి కల్గించింది.

కేప్‌టవున్‌లో జన్మించిన డి. ఒలీవరా యిప్పుడు బ్రిటిషు పౌరుడు. ఆస్ట్రేలియాలో జరిగిన టెస్టులో గత శుక్రవారంనాడు 158 పరుగులుతీసి ఇంగ్లండ్ విజయానికి ఆయన ఎంతగానో సహకరించారు.

తనకు మినహాయించడం చాలా నిరుత్సాహకరమయిన విషయమని, దీనిని గురించి చర్చించదలచుకోలేదని ఆయన అన్నారు.

ఎం. సి. సి. జట్టులో ఈ క్రిందివారు వున్నారు.

కాలిన్ కౌడ్రే (కెప్టెన్) టాప్ గ్రావెనీ (వైస్—కెప్టెన్) కెన్‌బారింగ్టన్, బాయ్‌కాట్ డేవిడ్‌బ్రవున్, టాప్ కార్ట్‌రైట్ బ్రూస్ కాటన్, జాన్ ఎడ్రిచ్, కెయిత్‌ఫ్లెచర్ అలాన్ నాట్, జాన్‌ముర్రె, లోగర్ ప్రీయాడన్స్, పాట్‌పాకర్, జాన్‌స్పా, రెరిక్ అండర్‌వుడ్.

లజ్జాకరమైన చర్య

న్యూఢిల్లీ, ఆగస్టు 30— "ఇది చాలా లజ్జాకరమైన చర్య." ఎం సి. సి. జట్టులోని ఒటగాండ్రను ఎన్నిక చేయడంలో చూపించిన జాతి వివక్షపై ఇక్కడి సమితి గోష్ఠిలో పై వ్యాఖ్యానం వినవచ్చింది.

బ్రిటిష్ ప్రతినిధి శ్రీ టి. ఎస్. ప్లాట్ ఎం. సి. సి. జట్టు నుంచి బాసిల్ డి'ఒలీవరా నుమినహాయింపును ప్రస్తావిస్తూ, ఇది క్రికెట్ రాదన్నారు. ఇది పూర్తిగా వివక్షతో కూడిన చర్యగా ఉన్నారు.

ఏనిన్న పట్న రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి నయిరెట్ ఆల్వా వివరం నెరిపుచ్చారు.

నరసాపురం, ఆగస్టు 30 : ఇచ్చటనుండి రాజమండ్రికి ఆర్. టి. సి. వారు ప్రయాణికుల బస్సుసర్వీసు ప్రారంభించారు. పుర పాలకసంఘం అధ్యక్షుడు శ్రీ చెరుకూరి లక్ష్మణరావు సర్వీసుకు ప్రారంభోత్సవం చేశారు. (స్వ. వి)

కత్తిమండ గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

ఇందుమూలముగ తెలియజేయునది ఏమనగా తూర్పు గోదావరిజిల్లా రాజోలుతాలూకా కత్తిమండ గ్రామపంచాయితీ ఏరియాలో ఈ దిగువనుదహరించిన పని చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు తేది 9—9—68 సం. రం సాయంకాలం 4 గం. మకు సదరు పంచాయితీ సర్పంచ్ గారిచేగాని వారి అధికారము పొందిన మరి ఎవరిచేగాని తీసుకొనబడి అదే రోజున 5 గంటలకు హాజరు అయిన టెండరుదార్లు సమక్షమున తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొన వచ్చును.

పని పేరు :— పంచాయితీ యేరియాకు డ

ఉపాధ్యాయులు కావలెను

పండిట్ ట్రెయినింగ్‌తో తగిన అర్హతలు గల గ్రేడ్—I పండిట్, మరియు లెఖిల బి.ఏ. లేక బి. ఎస్ సి., బి. ఇడి. ఆర్. వి. ఎం. హైస్కూలు, వెంకటగిరి టవున్‌నందు పని చేయుటకు కావలెను. కరస్పాండెంటునకు దరఖాస్తు చేస్తూ, నెల్లూరు డి. ఇ. ఒ.కు కాపీ పంపగోరడమైనది.

ఎలెక్ట్రికల్‌గైడ్ రు. 8.
మోటారు మాన్యుయల్
మెకానికల్ భాగము రు. 8, ఎలక్ట్రికల్ భాగము రు. 8, స్టీం ఇంజన్ డ్రైవింగ్ రూ. 6 ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 6, మెకానిక్స్ గైడ్ రు. 6. అన్నియు తెలుగు పుస్తకములు. కోట కృష్ణమూర్తి, చింత గుంటపాలెం, మచిలీపట్నంపోస్టు (కృష్ణాజిల్లా)

ఖమ్మం ఏజన్సీలో ఉగ్రవాది ఉద్యమం: గిరిజనులచే ప్రభుత్వభూముల స్వాధీనం

ఖమ్మం, ఆగస్టు 30 : ఖమ్మంజిల్లాలో ఏజన్సీ ప్రాంతంలో ఉగ్రవాది కమ్యూనిస్టు పార్టీవారు 'నక్సల్‌బరీతరహా' ఉద్యమాన్ని ఒకదానిని నిర్వహిస్తున్నారనీ, యీ ఉద్యమం క్రింద గిరిజనులు బలవంతంగా పట్టా భూములను, ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారనీ పోలీసులకు రైతులనుంచి ఫిర్యాదులు అందాయి.

నాచారం, అనశగూడెం గ్రామాలలో యిలాంటి ఆక్రమణలు జరిగాయని యీ ఫిర్యాదులలో పేర్కొన్నారు.

శాసనసభ్యుడు శ్రీ జంగం వెంగళరావు నిన్న ఒక ప్రకటనచేస్తూ, యీ ఉద్యమాన్ని శ్రీకాకుళంజిల్లాలో పార్వతీపురం తాలూకాలోని కోయిల ఉద్యమంతో ముడిపెట్టారు. ఈ ఉద్యమాన్ని ప్రారంభంలోనే అణచివేయకపోతే, యిది వ్యాపించి, అరాచక పరిస్థితికి త్రోవదీసే అవకాశం ఉన్నదన్నారు. వెంటనే శాంతిభద్రతలను నెలకొల్పవలసినదిగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ ఫిర్యాదులపై దర్యాప్తు జరిపేందుకు ఆ ప్రాంతాలకు పోలీసు అధికారులు తరలివెళ్లారు.

———:o:———

బందరులో మంచినీటికి ఇబ్బంది

బందరు, ఆగస్టు 30 : ఇక్కడి పురపాలక సంఘం యిండెంటు పంపుకున్నా, ప్రభుత్వం 'పటిక' సరఫరా చేయనందున 10 రోజులుగా కుళాయిలద్వారా సరఫరా కాబడే మంచినీరు బురద, గంజిరంగులోను, నల్లతోక పురుగులతో వుంటున్నది. 'పటిక' వస్తే నీటిని శుద్ధిపరుస్తుందని, అది ఎప్పటికి వచ్చేది తెలియదని, అంతవరకు ఈ దుస్థితి ప్రజలకు తప్పదని చెప్పబడుతున్నది.

ప్రస్తుతం సరఫరా కాబడే నీరైనా, పట్టణములోని అన్ని ప్రాంతాలకు సరఫరా సక్రమంగాలేదని, ఈ గంజిరంగు, పురుగులతో కూడిన నీరువల్ల ప్రజలలో ఏదైనా అంటు వ్యాధులొస్తాయోమోనని ఆందోళనపడుతున్నారు.

అప్పుడే పట్టణంలో విరోచనాలు, మశూచి మొదలైన వ్యాధులు వస్తున్నట్లు వార్తలు వింటున్నాం. (స్వ. వి)

———:o:———

హైదరాబాద్, ఆగస్టు 30 : ఆగస్టు 10 వ తేదీతో అంతమైన వారంలో రాష్ట్రంలో 12 మందికి కలరా తగిలి, వారిలో నలుగురు చనిపోయారు. 14 మందికి మశూచిసోకి ముగ్గురు చనిపోయారు.

నిజాం చక్కెర ఫ్యాక్టరీ దుస్థితి

అనావృష్టి కొనసాగితేపనిచిల్లిపోగలసూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 30

అనావృష్టి పరిస్థితులు ఇంకా కొన్నాళ్లు ఇలాగే కొనసాగితే, ఆసియాలో కెల్లా పెద్దదైన నిజాం చక్కెర ఫ్యాక్టరీలో ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం కూడా చెరకు క్రష్ చేయడం జరగకపోవచ్చునని తెలుస్తోంది.

దీనికి కారణం వర్షాలు లేకపోవటం మాత్రమే కాదు. ఫ్యాక్టరీకి కావలసిన చెరకు పండించే భూములకు ప్రధాన నీటివనరు అయిన నిజాంసాగర్‌లో శీఘ్రగతిలో నీటి అడుగున బురద చేరుకుని పోవటంకూడా దీనికి కారణం.

ఈ ప్రాజెక్టు కింద కాల్వలకు సత్వరం మరమ్మతులు జరుగవలసిన పరిస్థితి ఏర్పడింది. నిజాం చక్కెర ఫ్యాక్టరీలో రోజుకు 4200 టన్నుల చెరకు క్రష్ చేయగల స్తోమతు ఉన్నది. నిజాంసాగర్ ప్రాజెక్టుకింది ఈ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో పండించబడే 17 వేల ఎకరాల ఆయకట్టునుంచి ఫ్యాక్టరీకి చెరకు లభ్యం అవుతుంది.

గత రెండు వరుస అనావృష్టి సంవత్సరాలలో, ఈ ప్రాంతంలో చెరకు పంటపూర్తిగా దెబ్బతిన్నది. అయితే ఎంతో ప్రమాదకరమైన పరిస్థితిగా పరిణమించవలసింది, మేనేజిమెంటు అదనపు పనివారిని తొలగించటం మొదలైన పొదుపు చర్యలు తీసుకొనటంతో ఏదో విధంగా అధిగమించటం జరిగింది.

ఈ సంవత్సరం పరిస్థితి మేనేజిమెంటుకు, రైతులకుకూడా చాలా తీవ్రంగా ఆందోళనకరంగా తయారైంది. ఈ పరిస్థితులలో రెండు యూనిట్లలో ఒకదాన్ని మరో ప్రాంతానికి మార్చుటకు, అనుమతించవలసిందిగా ప్రభుత్వానికి మేనేజిమెంటు సూచించింది. అయితే ఈ సూచనను త్రోసిపేస్తూ ప్రభుత్వం, ఇకముందు ఏటా కనీసం 5 లక్షల టన్నులు చెరకు సేకరించటానికి ఫ్యాక్టరీకి వీలయేటట్లు చేయగలమని హామీ ఇచ్చింది.

ఈ విషయం మొన్న ఫ్యాక్టరీ చెయిర్మెను శ్రీ ఎం.ఏ. అబ్బాసీ ఒక సభలో వివరించారు. ప్రస్తుత స్థితిలో రెండు యూనిట్లలోను ఒక దానినికూడా సీజను పొడుగుతా పూర్తి స్తోమతు మేరకు పని చేయించగలమని ఖచ్చితంగా చెప్పలేమని ఆయన తెలియజేశారు.

చెరకు తోటలకు గత సంవత్సరం కావలసిన నీటిని సప్లయి చేసిన నిజాంసాగర్‌లో ఇప్పుడు 20 అడుగులు నీరు తక్కువగా ఉన్నది. అంటే సేద్యానికి 20 శతకోటి ఘనపుటడుగుల నీరు తక్కువ అయినదని అర్థం, అని ఆయన తెలియజేసి, పరిస్థితి పూర్తిగా చేయిదాటేలోపుగా ప్రభుత్వం నిజాంసాగర్‌కు మరమ్మతులు చేయించగలదనే ఆశాభావం ప్రకటించారు. ఫ్యాక్టరీ, రైతులుకూడా బెటర్మెంటు లెవీ క్రింద ఖర్చులో భాగం భరించగలరని ఆయన తెలియజేశారు.

ఈ సంవత్సరం, ప్రకృతి నిర్దాక్షిణ్యంగా ఉండబోదనే ఆశాభావం పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి వ్యక్తం చేశారు. ప్రజలు వర్షంకోసం సామూహికంగా ప్రార్థనలు జరపాలని ఆయన అన్నారు.

హాకోబా అను పేరు అర్థిక అట్టం యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు. తయారుచేయువారు: పేస్సీ కార్పొరేషన్ లిమిటెడ్, 18, అపోలో స్ట్రీట్, పోర్ట్, బొంబాయి 1

RATAN BATRA/FC/TEL/247

ముఖ్య డీలర్లు : థకూర్‌దాస్ చాత్‌రాం, 105, గడాన్ వీధి, మద్రాసు—1. * గోవిందరాం ఆత్మారాం 10-11, అరుముగం మొదలియార్ రోడ్, పిక్‌పేట, బెంగుళూరు-2. * రాజ్‌కుమార్ ఏజెన్సీస్, ఎస్. దాదన్న బిల్డింగ్ 222, కిలారి రోడ్, బెంగుళూరు-2. * సింధ్ క్లాత్ స్టోర్సు, షాపు నం. 1102, పటేర్‌గట్టి, హైదరాబాద్ (ఎ పి.)





ఆకాశవాణి

ఆదివారం, సెప్టెంబరు 1

హైదరాబాద్ ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.45 స్తుతిమాల 7.55 సూక్తిముక్తావళి 8.30 వయొలిన్

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్ర సీమ 2.00 చిత్రసీమ 2.15 బాలవినోదం 3.00 'దేవదాసు''.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యావసాయిక విషయాలు 7.15 తెలుగుబాట 7.30 చిత్రసీమ 8.15 ఈ మాసపు పాట 8.20 నగరవాణి 8.30 మీరు కోరిన పాటలు 9.15 ఢిల్లీనుండి రిలే 9.45 విజయనాడ నభె 10.40 జనగణమన.

హైదరాబాద్ బి

కడప (333.3 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)
సా. 5.30 మండి రా. 10.40 వరకు

మ. 2.00 చిత్రపద్సే 2.20 సుగం సంగీత్ 2.30 బచ్చాంకేలియే.

రా. 7.30 నర్గం 8.00 పాశ్చాత్య సంగీతం 8.30 ఇయార్ 9.00 చిత్రపద్సే 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 8.30 బొమ్మరిల్లు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 రంగవల్లి.

సా. 3.00 సంక్షిప్త శబ్ద చిత్రం 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 'భక్త ప్రహ్లాద' 6.45 తెలుగుబాట 7.15 సంధ్యరాగాలు 8.00 చిత్రతరంగిణి 8.30 వి. లక్ష్మి 9.15 ఢిల్లీనుండి రిలే 10.00 వి. లక్ష్మి 10.35 జనగణమన.

మద్రాసు ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.50 వయొలిన్ 7.30 చిత్రగానం 8.15 గాత్రం 10.30 మధురగీతం.

రా. 12.00 గాత్రం 12.30 జార్యకాంతి 1.00 వీణ 1.30 వాయిస్ట్రిచ్ 1.45 చిత్రగానం 2.10 పిల్లలకు 3.00 మీరు కోరిన పాటలు 4.30 చిదంబరం ఎస్. జయరామన్ 5.30 సెట్కాసై 5.45 సోలోవాద్యం 6.30 వేణువు 6.45 చిత్రగానం 8.00 గాత్రం 8.30 రాగమాలిక 9.30 సంగీతోపన్యాసం 10.30 వి. వసంత వీణ 11.00 జనగణమన.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar. Vijayawada-3 Editor : S. Sambhu Prasad
Phone : Vijayawada 5667, 5226.